
12వ పేజీలో..

## ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి


**కలెక్టర్ హనుమంతరావు**

ఆలేరు, అక్టోబర్ 17,ప్రభాతవార్త

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, అక్టోబర్ 2025 | 16 పేజీలు






2 లో..

# ప్రజా సంక్షేమమే.. ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఫొటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

తిప్పర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులను 72 గంటలు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని కంకణాలపల్లి ,అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను 25వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా



2 లో..

# నేటి బంద్‌కు.. అంతా సిద్ధం

**రాజకీయపక్షాల మద్దతు కోరిన బీసీ సంఘాలు**

**బంద్ విజయవంతం పై ఫోకస్**

**బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీస్ శాఖ**

**ఉద్యమాన్ని కొనసాగిస్తామంటున్న బీసీ సంఘాలు**

ప్రభాతవార్త,
నడిగూడెం,(సూర్యాపేట)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని, ప్రభుత్వము ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు నేడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. పూర్తిస్థాయిలో బంద్ విజయవంతం చేసేందుకు ఫోకస్పెట్టాయి. అన్ని రాజకీయ పక్షాల మద్దతును కూడగట్టాయి. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు రాష్ట్రంలోని బిజెపి, భారత రాష్ట్ర సమితి, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్,



2వ పేజీలో..

## పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలి

**కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్**

**సూర్యాపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు, హెడ్ మాస్టర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తో విద్యాశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి జరుగు సమ్మేటివ్ ఎగ్జామ్స్ మీద దృష్టి పెట్టి విద్యార్థులు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన కల్పించాలని అన్నారు. అవసరమైతే అదనపుతరగతులు తీసుకోని విద్యార్థులను చదివించాలని , వార్షిక పరీక్షలకు ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నందున ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ


2వ పేజీలో..

# బంగారం కోసం వృద్ధురాలి హత్య

హుజూర్ నగర్ క్రైమ్,
అక్టోబర్ 17, ప్రభాతవార్త

మెడలో ఉన్న బంగారం కోసం వృద్దురాలిని హత్య చేసిన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది . పట్టణంలోని పాత గోదాముల సమీపంలో నివసించే అన్నే అనసూర్యమ్మ (65) ఒంటరిగా నివసిస్తుంది . ఆమెకు ఇద్దరు కొడుకులు ఉండగా వారు మరో ప్రాంతంలో నివసిస్తున్నారు . ఈ క్రమంలో ఈ నెల 15 న తన ఇంట్లోనే మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించి ఆమె కొడుకులకు, బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పరిశీలించిన కుటుంబ సభ్యులకు వృద్దురాలి

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజీ తరువాయి..)**

అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబి యాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75!! సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్న బియ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని, 4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు,గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినేట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యం లారీలకు జండా ఊపి ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం మిల్లులు తరలించడం, ట్రాన్స్పోర్ట్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకుగాను ట్రాన్స్పోర్ట్ యజమానులు, లారీల యజమానులు సహకరించాలని, నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీల ద్వారా తరలి ంచాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డీఆర్డిఓ శేఖర్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ, డి సి ఓ పత్యా నాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రాంరెడ్డి, తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. పాతూరి శ్రీనివాస్ రెడ్డి . ముత్తినేని శ్యాంసుందర్ . వనపర్తి అంజయ్య. వనపర్తి శ్రీరాములు.గుండా సత్యనారాయణ. నాగులవంచ లింగారావు. జాకటి మోష. పల్లె ఎల్లయ్య. పుల్ల బట్ల ప్రవీణ్. కుమార్. మర్రి యాదగిరి. రాగి మురళి. మాతంగి శోభన్ మమ్మద్ బాబర్. మమ్మద్ జావిద్. ప్రజాప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేటి బంద్‌కు అంతా సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎమ్మార్పీఎస్, పలు ప్రజాసంఘాలు, పార్టీలు పెద్ద ఎత్తున ఈ బందుకు మద్దతిస్తున్నాయి. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బంద్ విజయవంతంపై ఇప్పటికే బీసీ సంఘాల నేతలు అన్ని పార్టీల వారిని కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. బంద్ తో ఉద్యమాన్ని ప్రారంభించి రిజర్వేషన్లు సాధించేవరకు క్రమానుగతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ సంఘాల నేతలు అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలన్నీ కలిసి బంద్కు మద్దతు ఇవ్వాలని కోరారు. నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ముందస్తుగానే సెలవు ప్రకటించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు మాత్రం బంద్ ప్రారంభమైన తర్వాత బీసీ నేతలు వచ్చి ఆందోళన చేపడితే మూసివేయనున్నారు. ముందుగానే ప్రభుత్వ సంస్థలు మూసివేసే అవకాశం ఉండదు. వర్తక, వాణిజ్య సంస్థలు కూడా మూసివేయనున్నారు. ఆర్టీసీ బస్సులు శుక్రవారం అర్ధరాత్రికే డిపోలకు చేరనున్నాయి. నేడు ఉదయం బస్సులు నడవటం కష్ట సాధ్యం. పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహించి రిజర్వేషన్ల సాధనకై చేపట్టాల్సిన కార్యాచరణను ప్రకటించనున్నారు. 42!! రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడము, సుప్రీం కోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ తిరస్కరించడంతో ఇక బీసీలంతా ఉద్యమానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వం కూడా కోర్టు ఆదేశాలను పాటించక తప్పలేదు. దీంతో రిజర్వేషన్ల సమస్య కోర్టు ఆదేశాల మేరకు పరిష్కారం చేసుకోవాలని నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. వివిధ పార్టీలలోని బీసీ సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి ఐక్య కార్యాచరణ ప్రకటించింది. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో, మండల కేంద్రాలలో బంధు ప్రభావము తీవ్రంగా ఉండనుంది. కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, నకిరేకల్, తుంగతుర్తి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, భువనగిరి, ఆలేరు, మునుగోడు, హాలియా, తదితర పట్టణాలతోపాటు మండల కేంద్రాలలో వివిధ పార్టీల నేతలు, బీసీ సంఘాల నాయకులు బందులో పాల్గొని విజయవంతం చేసేందుకు అంతా సిద్ధం చేసుకున్నారు. వాస్తవంగా ఈనెల 9న బంధు నిర్వహించాలని అనుకున్నప్పటికీ బీసీ సంఘాల నేతలు సమావేశమై ఈ నెల 18న నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని పార్టీల మద్దతు తీసుకొని, అందరినీ కలుపుకొని బందును పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు గాను బీసీ నేతలు నేడు బందు విజయవంతం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. పోలీస్ శాఖ కూడా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుంది.

## బంగారం కోసం వృద్ధురాలి హత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

మెడలో ఉండాల్సిన బంగారు ఆభరణాలు కనిపించలేదు. మొఖంపై గాయాలుండటంతో తల్లి మరణంఅనుమానాస్పదం గా ఉందని కుమారుడు వేణు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు .చుట్టుప్రక్కల ఉన్న సిసి కెమెరాలను పరిశీలించారు . ఈ పరిశీలనలో అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. దర్యాప్తు పూర్తి అయిన తరువాత వివరాలు వెల్లడిస్తామని ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు .

# పోటీ పరీక్షలకు పోటీపడే విధంగా బోధన ఉండాలి

తీసుకొని వెనుకబడిన విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు 70 శాతానికి తగ్గకూడదని, చెప్పారు. విద్యార్థులకు పోటీతత్వ పరీక్షలకు ఏ విధంగా కోచింగ్ ఇస్తారో ఆ విధంగా, ఇప్పుడున్న టెక్నాలజీ పరంగా చదువు చెప్పాలని, అవసరం అయితే ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకొని బోధించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పని పై ఫోకస్ చేసుకొని ఆ పని పూర్తి అయ్యేంతవరకు విశ్రమించరాదని, ఎంఈఓ లు మండల స్థాయిలో సమీక్షా సమావేశం నిర్వహించి ఏ ఏ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉంటుందో, చదువులో వెనుకబడి ఉన్నారో అట్టి పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని క్వాలిటీ మెథడ్ మీద ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ఫీడ్ బ్యాక్ మీద యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని తెలిపారు. రేపటి క్లాసుల మీద ఈరోజు సాయంత్రం రివ్యూ ఉండాలని పటనోత్సవం, లేఖనోత్సవం విధిగా పాఠశాలలో అమలుపరచాలని, బాల సాహిత్యాన్ని కూడా పిల్లలకు బోధించాలని వ్రాయటం, చదవడం ప్రతి విద్యార్థికి రావాలని తెలిపారు. దీనికి ప్రతి రోజు ఒక పేజీ చూసి రాయటం నేర్పించాలని ఇంగ్లీషులో పదాలు వ్రాయించాలని ప్రతి విద్యార్థికి హోంవర్క్ ఇవ్వాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు వారి పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేయాలని అన్నారు.నవంబర్ 1 నుంచి నవంబర్ 15 వరకు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు తమ పరిధిలోకి అన్ని పాఠశాల తనిఖీ చేసి టాయిలెట్స్, డ్రికింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, మధ్యాహ్న భోజనం ఎలా ఉందో పరిశీలించాలని, పాఠశాలలో సబ్జెక్టు వారి టీచర్లు వారి యొక్క బోధనా సామర్థం పెంచుకోవాలని, పాఠశాలలో సరిగా పాఠాలు చెప్పని ఉపాధ్యాయులను గుర్తించి వారికి నోటీసులు లేదా మెమోలు జారీ చేయాలని, డిఈఓ, కోఆర్డినేటర్లు, ఎంఈఓలను, ఆదేశించారు. డిఈఓ సహా, కోఆర్డినేటర్లు, ఎంఈఓలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఇంకా టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, డ్రికింగ్ వాటర్ సరిగా లేని పాఠ శాలల గుర్తించి నివేదిక ఇవ్వాలని, డ్రికింగ్ వాటర్ లేనిచోట మిషన్ భగీరథ కనెక్షన్ తీసుకో వాలని, 9, 10 వ తరగతి విద్యార్థులకు మోటి వేషన్ లెక్చరర్స్ తో మోటివేషన్ క్లాసులు నిర్వ హించాలని, ప్రతి హెడ్మాస్టర్ పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి మండలంలో ఒక పాఠశాలను ఎంచుకొని గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలని రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ఈసమావేశానికి డి ఈ ఓ అశోక్, కోఆర్డినేటర్లు శ్రావణ్, జనార్దన్, రాంబాబు, పూలమ్మ తదితరులు హాజరయ్యారు.




# వార్త స్మృతుల సందడి

## భవిష్యత్ తరాలకు బాటలు వేసే మధుర జ్ఞాపకాలు

## అట్టహాసంగా వార్త కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం అక్టోబర్ 17, ప్రభాత వార్త:** జర్నలిజం కేవలం వృత్తి కాదు.అది ఒక బాధ్య త, ఒక పిలుపు, ఒక జీవన విధానం.వార్త సక్సెస్ మీట్ ఆత్మీయ సమ్మేళనం భవిష్యత్తుకు గీటురాయిగా తలపించింది.వార్త తెలుగు జాతీయ జనపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా జర్నలి స్టుల ఆత్మీయ సక్సెస్ మీట్ వార్త కుటుంబంలో కొత్త వెలుగును సంతరించుకుంది. ఖమ్మం మమత రోడ్డు లోనిమెహఫిల్ ఫామ్ హౌస్ లో శుక్రవారం ఈ ఆత్మీయ కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహభరితంగా కొనసాగింది. వార్త రీజినల్ మేనేజర్ జె .వెంకటరత్నం సారధ్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నెట్వర్క్ ఇంచార్జ్ మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు.జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం. మాటల మమకారంలో మమేకమైన క్షణాలు సత్యాన్వేషకుల సమూహం ఒకే చోట చేరినప్పుడు, అది కేవలం సమావేశం కాదు. అది భావాల పండుగ, స్మృతుల సందడి, అనుభవాల ఆరాటంగా సాగింది.ఈ ఆత్మీయ సమ్మేళనం ఆరంభమైన క్షణం నుంచి స్నేహభావం వాతావరణాన్ని తలపించింది.వార్త జాతీయ దినపత్రిక ప్రస్థానంలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి జర్నలిజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, నైతిక విలువల ప్రాముఖ్యత ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రపై విశ్లేషణాత్మక ప్రసంగాలు సాగాయి. సత్యం వెనకబడకూడదు అనే సందేశం అందరిలో ప్రతిధ్వనించింది. ఆత్మీయత, ఆప్యాయత, సహృదయతతో ఈ సమ్మేళన పండుగ వాతావరణంలో నిలిచింది.జర్నలిస్టులు చేసిన సేవలకు గుర్తింపుగా వార్త నెట్వర్క్ మురళీధర్, రీజినల్ మేనేజర్ జె .వెంకటరత్నం సారధ్యంలో వార్త దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పుష్పగుచ్చాలు అందించి శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆద్యాంతం ఉత్సాహభరితంగా నివేదిక కొనసాగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంటి చూపు కోసం సరైన పోషకాహారం తీసుకోవాలి

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ కంటి చూపు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య

**భర్త,కుటుంబ సభ్యులే చంపి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారంటూ మృతురాలి తండ్రి ఫిర్యాదు**

**నిందితులను శిక్షించాలంటూ బంధువుల ఆందోళన**

**ప్రభాతవార్త మిర్యాలగూడ, అక్టోబర్ 17**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో రమావత్ రజిత (32) మృతి చెందింది. కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుందంటూ...ఆమె భర్త ఆంజనేయులు మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి.. బంధువులకు సమాచారం అందించి మాయమై పోయాడు.. మార్చురీలో ఉన్న కూతురు శవాన్ని చూసి తల్లడిల్లిన ఆమె తండ్రి, తన కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, ఆమె భర్త, వారి కుటుంబ సభ్యులు హత్య చేసి,ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు అంటూ ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఏరియా ఆసుపత్రికి పెద్ద ఎత్తున చేరుకున్న మృతురాలి బంధువులు నిందితులను కఠినంగా శిక్షి ంచాలంటూ ఆందోళనకు దిగారు. ఇది హత్యా... ఆత్మహత్యా అనే విషయాన్ని తేల్చే పనిలో ఉన్నారు పోలీసులు. మృతురాలి తండ్రి కథనం మేరకు సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, బాపన్ భాయి తండాకు చెందిన సపావత్ పరుశురాములు తన కూతురు రజితను అడవిదేవులపల్లి మండలం బాలంపల్లి గ్రామానికి చెందిన రమావత్ ఆంజనేయులుకు కిచ్చి 2015 లో వివాహం జరిపించారు. వారికి ఇరువురు బాలికలు, బాలురు కవలలు సంతానం. ఆంజనేయులు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తు కుటుంబంతో అక్కడే ఉంటున్నాడు. కాగా గత కొంతకాలంగా మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఈ విషయంపై తన కూతురు తాము నిలదీయగా, నా ఇష్టం వచ్చినట్టు చేస్తానని, అవసరమైతే ఆమె కోసం మీ అమ్మాయిని చంపుతానని లేదా తాను చస్తానని అంటూఉండేవాడని ఆరోపించారు. ఇటీవల దసరా పండగకు తమ ఇంటికి వచ్చిన అల్లుడైన ఆంజనేయులును తన కూతుర్ని ఎందుకు వేధిస్తున్నా వంటూ అడగగా మాతో గొడవపడి భార్యను,పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయాడని ఈ క్రమంలో గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆంజనేయులు తన కూతురు రజిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తమకు వరుసకు బంధువైన ఓ వ్యక్తికి ఫోన్ చెప్పాడని, తాము ఆస్పత్రికి చేరుకునేసరికి అక్కడి నుండి అల్లుడు పారిపోయాడని తెలిపారు. తన కూతురు రజితను భర్త ఆంజనేయులు, మామ సూర్య, అత్త బాజు, మరిది జోగ్యా లు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పరుశురాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు అడవిదేవులపల్లి ఎస్సై వి. శేఖర్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి పెద్ద ఎత్తున చేరుకున్న మృతురాలి బంధువులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్న నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆసుపత్రి ముందు, సాగర్ రోడ్డు పై బైటాయించి ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న సిఐలు పి ఎన్ డి ప్రసాద్, సోమ నరసయ్య, ఎస్సైలు శేఖర్,లక్ష ్మయ్య,చల్ల శ్రీనివాస్ యాదవ్, పోలీసులు అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఈసారి తాను కూడా పోటీ చేసేందుకు దారి సుగమం...**

**ఎమ్మెల్యే ని కలిసిన మాజీ జెడ్పిటిసి దూదిమె**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 17** గతంలో ముగ్గురు పిల్లలు ఉన్నవాళ్లు ఎన్నికలలో పోటీ చేయకూడదని నిబంధన ఉన్నందున ఎంతోమంది ఆశావహులు ఎన్నికలలో పోటీ చేయలేకపోయారు, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తాజాగా ఈ నిబంధనను ఎత్తివేయడంతో తన లాంటి ఎంతోమంది ఎన్నికలలో పోటీ చేసి ప్రజాసేవ చేయాలని తమ అభిలాషను పూర్తి చేసుకునే అవకాశం దక్కినందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ముఖ్యమంత్రికి తమ కృతజ్ఞతలు తెలుపాలని విన్నవించారు.అదేవిధంగా ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో తాను కూడా పోటీ చేయడానికి మార్గం సుగమమైనందున తమకు అండగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో "ముగ్గురు పిల్లలు" నిబంధనను తొలగించడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో "ముగ్గురు పిల్లల" నిబంధనను తొలగించిన సంగతి ప్రస్తుత రాజకీయ వర్గాల్లో మంచి చర్చకు దారితీసింది. ఈ నిర్ణయం, ముఖ్యంగా మహిళలకు, అభివృద్ధి కారులతో పాటు సామాజిక సేవలు చేసే వారు నేరుగా ప్రజలకు సేవ చేయడానికి అవకాశం కల్పిస్తుంది.ఇది తమకు, సామాజికంగా సేవ చేసే



వారికీ గొప్ప అవకాశం అని వారు పేర్కొన్నారు.ఈ చర్య తెలంగాణలో రాజకీయ మరియు సామాజిక జీవనశైలిలో ఒక కొత్త దశను ప్రారంభించ వచ్చు. ఎన్నికల ప్రక్రియలో అంగీకరించబడిన కొత్త నిబంధన, ప్రజలకు మరింత న్యాయం, సమానత్వం మరియు అవగాహన కల్పిస్తుందని అందరూ విశ్వసిస్తున్నారు.ఈ నిర్ణయం, సామాజికంగా, మహిళలు, యువతలు, మరియు సామాజిక సేవకులు తమ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి మరింత అవకాశాలను కల్పిస్తుందని,ఇది వ్యవస్థలను మరింత ప్రజాపరంగా మారుస్తూ, ప్రజల హక్కులను పటిష్టం చేస్తుంది.ఈ కొత్త నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మధ్య హోరెత్తిస్తున్నది. ప్రతి పౌరునికి సమాన అవకాశాలు కల్పిస్తూ, వారి స్వప్నాలను నిజం చేసే దిశగా ఈ చర్య తీసుకెళ్తుంది అని అన్నారు.ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సిల్వర్ జ్ఞానేశ్వర్ గిరి, ప్రముఖ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెకానిక్ షెడ్ లోకి దూసుకెళ్లిన లారీ

**నాగారం అక్టోబర్ 17 ప్రభాత వార్త**

మెకానిక్ షెడ్ లోకి అదుపుతప్పి లారీ దూసుకెళ్లిన సంఘటన



శుక్రవారం నాగారం ఎక్స్ రోడ్డులో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి నుండి అరవపల్లికి వెళ్తున్న లారీ అదుపు తప్పి నాగారం ఎక్స్ రోడ్డులో ఉన్న శ్రీలక్షి ్మ బైక్ మెకానిక్ అండ్ ఆటో మొబైల్ షాప్ లోకి దూసుకెళ్లింది అక్కడ ప్రజలు ఎవరు ఆ సమయం లో లేకపోవడంతో ప్రాణా నష్టం తప్పింది మెకానిక్ షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాకుబ్ తెలిపారు.

## వట్టిమర్తిలో సిపీఆర్ పై విద్యార్థులకు అవగాహన

**చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నో టుబాకో డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాలు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు చేయాల్సిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ప్రక్రియను ప్రత్యక్ష ప్రదర్శన రూపంలో చూపించి విద్యార్థులకు దాని ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్. యాదయ్య, ఉపాధ్యాయులు ఆనంద్, సూర్యప్రకాష్, నీరజ, చంద్రయ్య, అనీస్ ఫాతీమా, నర్సింహ్మా, ఏఎన్ఎం నాగమణి పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**బంగారం వెండి ఆభరణాలు చోరీ**

**చౌటుప్పల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త** చౌటుప్పల్ పట్టణంలోని అంజనా సాయి వెంచర్లో పోయింటి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన గుర్తు తెలియని దుండగులు ఇంట్లో దూరి బంగారం కొన్ని విలువైన వస్తువులను చోరీ చేసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అంజనా సాయి వెంచర్ చౌటుప్పల్, వి/స చిన్న కొండూరు విలేజ్ చౌటుప్పల్ అంజన్న సాయి వెంచర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వెనకాల గల చికూరి శ్రీనివాస్ ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ లో డప్పు నరేష్ కుటుంబ సభ్యులతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. గురువారం రాత్రి 8 గంటల సమయంలో తన రూముకి తాళం వేసి పుట్టపాక గ్రామానికి వెళ్లారు. తిరిగి శుక్రవారం మధ్యాహ్నం 01:30 గంటల సమయంలో వారు ఇంటికి రాగా అతని ఇంటి తాళం పగలగొట్టబడి ఉన్నది. అతను లోపలికి వెళ్లి చూడగా ఇంటి లోపల బట్టలు చిందరవందరగా పడి ఉండి బీరువాతాలను కూడా ధ్వంసం చేసి ఉండి 8 గ్రాముల బంగారం, ఎనిమిదిన్నర తులాల వెండి కొంత నగదు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగ లించక పోయినారు. ఈ విషయంపై డొప్ప నరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేరకు ఎస్ఐ యాదగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కాగా చోరీ కి వచ్చిన దుండగులు అటుగా వెళ్తున్న దృశ్యాలు ఓ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు కాగా శుక్రవారం పట్టణంలోని సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

## గుండెపోటుతో ఆశ కార్యకర్త మృతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న మచ్చ అరుణ జ్యోతి(45) గుండెపోటుకు గురై శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. గురువారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చింది.తెల్లవారుజామునాలో చాతిలో నొప్పి వస్తుందంటూ భర్త సైదులు కు చెప్పి ఇంట్లోకుప్ప కూలి పడిపోయి ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని ఆదుకోవాలి మల్లు గౌతమ్ రెడ్డి : గ్రామంలో ఆశా కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తూ అకాల మరణం పొందిన అరుణ జ్యోతి పార్థివా దేహాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బ్రహ్మచారి, తాజా మాజీ సర్పంచ్ బా రెడ్డి అశోక్ రెడ్డి, సహచర ఆశా కార్యకర్తలు సందర్శించి నివాళులర్పించారు. ఆశా కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారన్నారు.పేదరికంలో ఉన్న ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## భువనగిరిలో దొంగల బీభత్సం

**250 గ్రా బంగారం, 30 తులాల వెండి,**

**15 వేల నగదు అపహరణ**

**భువనగిరి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణం లోని బీచ్ మహేల్లా లో నివాసం ఉండే హలీం పాషా మంగళవారం తమ కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల పెళ్లికి హైదరాబాద్ వెళ్లారు.తిరిగి శుక్రవారం ఇంటికి తిరిగి రాగ ఇంటి తలుపులు, తాళాలు విరగగొట్టి బీరువా తెరిచి ఉండడంతో అవాక్కయ్యారు. బీరువాలోని 250 గ్రాబంగారం ఇయర్ రింగులు, 30 తులాల 3 వెండి చైన్ లతో పాటు15 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు గుర్తించి భువనగిరి పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. ప్రజలు అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :** భువనగిరి పట్టణ కేంద్రంలోని జగదేవ్పూర్ రోడ్డులో గత శనివారం మోటార్ సైకిల్ ని వెనకనుంచి కారు ఢీ కొట్టిన సంఘటనలో తీవ్ర గాయాలైన ఎండి యాకూబ్ (26) వారం రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఆఫీజా తో పాటు ఒక సంవత్సరం పాప ఉండగా వారికి తగిన న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ లక్షీ ్మనారాయణ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నడిగూడెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నడిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకము ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి,సన్న రకాలకు క్వింటాకు రూ .500 బోనస్ పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో గ్రేడ్ ఎ రకం ధాన్యం కింటాకు 2389 రూపాయలు,సాధారణ రకము ధాన్యం కింటాకు 2369 రూపాయలకు కొనుగోలు చేస్తుందని,తేమ శాతం 17 ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్సుర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు,ఎస్సై జి అజయ్ కుమార్,ఆర్ఐ లు గోపాలరావు,మల్సుర్,ఏఈఓ పిచ్చయ్య,డైరెక్టర్



బీరవల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్,బాణాల నాగరాజ్, కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని గోపీనాథ్, కుంభజడ నరేష్,సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,రైతులు పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా

**ఎస్పీ కే. నరసింహ**

**అనంతగిరి అక్టోబర్ 17 ప్రభాత వార్త:**



ఖమ్మం జిల్లా ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే.నరసింహ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిధిలోని అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే స్టేషన్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,రోడ్లు భవనాల శాఖ చొరవ తో ఈస్టేషన్ భవన నిర్మాణం జరుగుతుందని అన్నారు. స్థానికంగా పోలీసు వ్యవస్థ నిర్వహణపై ఆరా తీశామని ఈ మేరకు ప్రజాభిప్రాయం సానుకూలంగా ఉందని స్పందించారు. ప్రజలు పోలీస్ సంబంధిత




అత్యవసర సేవలను వినియోగించుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం త్వరలో పూర్తి కాబోయే నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రం నుండి శాంతినగర్ గ్రామ మార్గంలో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా,ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు నిఘా పటిష్టంగా ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు చేపడతామని అని అన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్సై నవీన్ కుమార్, ఏఎస్ఐ లింగారెడ్డి, రైటర్స్ నరేష్,వీరబాబు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవాయిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

**చిలుకూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో నీ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ సీనియర్ అసిస్టెంట్ పుష్పలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా స్వాతంత్ర్య దర్యాప్తు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగుసూరిబాబు, ఎమ్మెస్పీ నాయకులు మేరీగా రామారావు, మైనార్టీ నాయకులు షేకు మోలానా సిద్దెల పిచ్చయ్య, చిన్న వెంకటేశ్వర్లు, సిద్దెల రాములు, శివాజీ, వీరస్వామి, శ్రీకాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బందు విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18న చేపట్టిన బందును విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ బీసీ యువజన సంఘం అధ్యక్షులు గద్దం లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56 ఉన్న బీసీలు రాజ్యాంగపరమైన హక్కులను సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేమెంతో మాకంతే అనే గళంతో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరమైన హక్కుల సాధనకు బీసీలు చేపట్టిన బందుకు అన్ని రంగాలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**కోదాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**



విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అని యూనియన్ తెలంగాణ రాష్ట్ర యూనియన్రథసారథి రాష్ట్ర కార్యదర్శి జి సాయిబాబా అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం శుక్రవారం పట్టణంలో యూనియన్ నాయకులు నాదెళ్ల బాలకృష్ణ నివాస గృహములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ముందుండి అనేక ఉద్యమాలు నిర్వహించి పరిష్కరించడంలో విజయం సాధించినట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకట కృష్ణ, కే వేణు, జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, నాదెళ్ల బాలకృష్ణ, యాదగిరి నాయుడు, జి నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూదన్ రావు, కే వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటయ్య, వి సోమయ్య, సిహెచ్ రవిబాబు, కే శిరీష, వెంకటనారాయణ, ఎన్ దయాకర్రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**కోదాడ ,టౌన్అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి అవసరమైన వారికి అందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని ఆర్టీసీ డిఎం శ్రీనివాస్ కోరారు. స్థానిక ఆర్టీసీ డిపోలో 100సిబ్బంది సహకారంతో ఆర్టీసీ ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో గుండె సంబంధించిన వ్యాధులతో అకాల మరణానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . గుండె సంబంధిత ప్రతి 100 మరణాలలో 10 ఆకస్మిక మరణాలుగా నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు .ఈ పరిస్థితుల్లో సకాలంలో వారికి సిపిఆర్ ద్వారా పునర్జీవాన్ని కల్పించవచ్చని ఆయన సిబ్బందికి సూచించారు. ఆర్టీసీ సిబ్బంది సమయానికి స్పందించి అవసరమైన వారికి సకాలంలో సిపిఆర్ అందించి విలువైన ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు సహాయం అందించాలని ఆయన కోరారు.




## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**మునగాల ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోదాడ నియోజకవర్గ స్థాయి కోకో క్రీడలు ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. తిరిగి పట్టుదలతో శ్రమిస్తే గెలుపు తథ్యమన్నారు. ఈ క్రీడా పోటీల్లో నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక కానున్నట్లు తెలిపారు. ఈ క్రీడలని సూర్యాపేట జిల్లా స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి అజంబాబ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటిలు పోటీలో బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి**

**అనంతగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్రబంద్ విజయ వంతానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు. రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు,మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా బంద్లో పాల్గొనున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా కేటీఆర్ చెప్పారని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు. ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని, తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కళా రంగంలో విద్యార్థులు రాణించాలి

**కోదాడ టౌన్ ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



విద్యార్థులు భారతీయ సంస్కృతిలో భాగమైన వివిధ కళలలో రాణించి తమ ప్రతిభను చాటాలనిఎంఈఓ సలీం షరీఫ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట బాల భవన్ లో గురువారం నిర్వహించిన జానపద నృత్య పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు దేశంలో అనేక చారిత్రక సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు పరిశీలించాలన్నారు. జానపద నృత్య పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థినిలు మదీనా, ప్రవళిక, సాహ్రాన్ అన్న ఫాతిమా లను పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

## జీవో నెంబర్ 560 ను పకడ్బందీగా అమలు చేయాలి

**త్రిపురారం,అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 560 పకడ్బందీగా అమలు చేయాలని కల్లు గీత కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సీతారాములు, రాష్ట్ర నాయకులు వేములకొండ పుల్లయ్యలు అన్నారు.శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం మండల నాలుగవ మహాసభ లో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు కల్లు గీత కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నికలు వచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, గీత సొసైటీలకు ఎకరాల భూమిని అప్పగించి పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాను వెంటనే మంజూరు చేయాలన్నారు. జిల్లాలో తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమను ఏర్పాటు చేసి గౌడగీత యువకుల ఉపాధి



అవకాశాలను మెరుగుపరచాలన్నారు.జిల్లా కేంద్రంలో నీరాకేంద్రాలు ఏర్పాటు చేయాలని, బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజికపరంగా వెనకపాటు తన అన్ని రూపుమాపేందుకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు బిజెపికి సెగ తగిలేలా ఉద్యమించాలన్నారు.అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా నర్సింగ నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా వీరమల్ల జానయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కల్లుగీత సొసైటీ అధ్యక్షులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద దాడి అమానుషం

**హాలియా, ప్రభాత వార్త, అక్టోబర్ 17:**



సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద పాశవిక దాడి అమానుషమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ అన్నారు. పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హాలియా ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన, ధర్నా నిర్వహించి హాలియా ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, కొండలు, వెంకన్న, సైదయ్య రాజశేఖర్, విజయ్, ప్రసాద్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అంతర్జాల సేవలను అందించాలి

**త్రిపురారం, అక్టోబర్ 17. ప్రభాతవార్త:**



విద్యార్థులకు అందించే వివిధ రకాల ధ్రువ పత్రాలతో పాటు భూ భారతి రిజిస్ట్రేషన్ల అంతర్జాల సేవలను పారదర్శకంగా అందించాలని మీసేవ జిల్లా మేనేజర్ దుర్గారావు అన్నారు.శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గాజుల ప్రమీలతో సమావేశమై పలు ప్రభుత్వ సేవల నిర్వహణ అంతర్జాల సేవలపై ఆమెను అడిగి తెలుసుకున్నారు.మీసేవ నిర్వాహకులు ప్రభుత్వ ప్రాధాన్యాలను గుర్తించి ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకమైన అంతర్జాల సేవలను వినియోగదారులకు అందించాలన్నారు. అనంతరం తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న ప్రభుత్వ శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పౌరసేవ పత్రాలకు అనుగుణంగా సేవల గాని రుసుములను గాని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ సంతోషి, ఆధార్ కేంద్ర, మీసేవ నిర్వాహకులు జెర్రి పోతుల మారయ్య గౌడ్,ధనావత్ వెంకటేశ్వర్లు, తూ టపల్లి తిరుపతయ్య, నాతి రమేష్ తదితరులున్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులకు నిరసన

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 17:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాక్షిమీడియా పై అక్కడి ప్రభుత్వం ఉద్దేశ పూర్వక కేసులను పెట్టడంతో పాటు హైదరాబాద్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల జులుం ను నిరసిస్తూ శుక్రవారం హాలియాలో నాగార్జునసాగర్ నియోజకవర్గ జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు.పత్రికా స్వేచ్ఛను సవాలు చేస్తూ సాక్షి పత్రిక జర్నలిస్టులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జర్నలిస్టులపై పెట్టిన కేసులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.నాగార్జునసాగర్ నియోజకవర్గ సాక్షి ఇంచార్జ్ నాతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు అవుతా సైదులు,పోలే రవి,లింగాల ప్రభాకర్,ఆకారపు నరేష్,జర్నలిస్టులు వడ్డిరెడ్డి వెంకట్రెడ్డి,చాపల నరేందర్,మనాది రవీందర్,కూన్రెడ్డి బాలకోటి రెడ్డి, చీదల్ల నరహరి,అలుగుల వెంకటరెడ్డి,కూన్రెడ్డి రాంరెడ్డి,అట్టెం రవీందర్, బత్తుల సూరయ్య, కాట్రాజ్ సైదిశ్వర్, వనమాల కోటయ్య, మాసిన జానారెడ్డి, సముద్రాల శ్రీనివాస్, పెద్దబోయిన అశోక్, యండి కరీం, జువ్వి రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ల బంద్ నీ విజయవంతం చేద్దాం


**బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీ**



**హాలియా,ప్రభాతవార్త,అక్టోబర్17:** రేపు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ రిజర్వేషన్ బందును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.42 బీసీలకు రిజర్వేషన్లు కల్పిం చేంతవరకు కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమ లు చేపడ తామని ఆయన అన్నారు.

## నిరుపేద రైతు కుటుంబానికి జెల్ల పరమేష్ సాయం

**రాజాపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామ నిరుపేద రైతు కుటుంబాని కి చెందిన మూల కృష్ణ కుమార్తె వివాహం సందర్భంగా సామాజిక వేత్త జెల్లా పరమేష్ యువసేన అధ్యక్షులు జెల్ల పరమేష్ కుటుం బానికి 5000 రూపాయల నగ దు అందజేశారు.ఈ కార్యక్రమం లో జెల్లా పరమేష్, మూల హరినాథ్,మూల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల శిక్షణ విద్యార్థులకు పుస్తకాల పంపిణి

**తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రంగుండ్ల గ్రామానికి చెందిన సామాజిక సేవకులు దేవరకొండ సందీప్ శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న 15మంది చిన్నారులకు గురుకుల పుస్తకాలు, పెన్నుల ను అందించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని. ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకాలను ఉపయోగించుకుని చిన్నారులు క్రమశిక్షణతో చదువుతూ గురుకుల సీట్లను సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఇలాగే దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి,చైతన్య,రజిత,రాజేష్,వెంకటరమణ,శంకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం నిబంధనలు పాటించాలి

**పెద్దవూర, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**




ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం నియమ నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తీసుకుంటామని ఎంఈఓ తరి రాము అన్నారు.శుక్రవారం డివైన్ మెర్సీ స్కూల్ బస్సు ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు ఫిట్నెస్, బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పనిసరిగా బస్సులో విద్యార్థులు ఎక్కించడానికి సహాయకులను నియమించాలన్నారు. రోజు తల్లిదండ్రులు కూడా ఈ విషయాలను పరిశీలించిన తర్వాతనే విద్యార్థులను బస్సులో ఎక్కించాలని తల్లిదండ్రులకు సూచించారు.

## మొబైల్ నంబర్ సరి చూసుకోండి

**పత్తి రైతులకు వ్యవసాయ శాఖ సూచన**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 17:** పత్తి సాగుచేసిన రైతులు కపాస్ కిసాన్ యాప్లో రిజిస్టర్ అయిన రైతుల జాబితా లో మీ మొబైల్ నంబర్ సరిగా ఉన్నదో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని యాదగిరిగుట్ట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సూచించారు.మొబైల్ నెంబర్ సరిగా లేని పక్షంలో ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు.పత్తి అమ్ముకునే సమయంలో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసేటప్పుడు సంబంధిత పత్తిపంట వివరాలు తప్పక కనిపించాలన్నారు.ఒక వేళ మొబైల్ నంబర్ తప్పుగా ఉంటే యాప్లో పంట వివరాలు కనిపించవు,అలాగే ఓటీపీ కూడా రాదు.అప్పుడు సిసిఐ లో పత్తి అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.అందువల్ల, మొబైల్నంబర్ తప్పుగా ఉన్న రైతులు ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నంబర్ను సూచిస్తూ,ధరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద మొబైల్ నంబర్ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు.17 వ తేదీ నుండి 23 వరకు వ్యవసాయ విస్తరణ అధికారులు మొబైల్ నంబర్ ఎడిట్ చేసేందుకు గ్రామాల వారీగా అందుబాటులో ఉంటారని యాదగిరిగుట్ట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ మేరకు ఒక ప్రకటనలో పత్తి రైతులకు సూచనలు చేశారు.

## అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ ఆడిట్ అధికారి**



**నాగార్జునసాగర్,ప్రభాతవార్త,అక్టోబర్17:** తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ లో పనిచేసే ఈ ఎన్ టి పైలెట్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ పేదప్రజలకు సరైన వైద్యసదుపాయాలు అందించాలని సూచించారు . శుక్రవారం స్థానిక నాగార్జున సాగర్108 అంబులెన్స్ తనిఖీ చేసి అన్ని రకాల వైద్య పరికరాలను పరిశీలించారు.వాటి పనితీరును పరిశీలించారు మరి అన్ని రకాల మందులను గురించి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు పట్ల. పరికరాల యొక్క మెయింటెనెన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ మధు మరియు 108 సిబ్బంది శంకర్ ,రాకేష్ లు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు




చింతపల్లి,17అక్టోబర్,(ప్రభాతవార్త): చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ మాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎంశ్రీ కింద మంజూరు అయిన నిధులు దుర్వినియోగం అయ్యాయని,వాటిపై తగు విచారణ జరిపించాలని కోరుతూ నెహ్రూ యువకేంద్రంవాలంటరీ,సామాజిక కార్యకర్త నెరెళ్ల అజయ్ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటినగర్ మాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎంశ్రీ కింద మంజూరైననిధులు,వాటి ఉపసంహరణల పైన,తీర్మాణాలు,జమాఖర్చులపై సమగ్ర విచారణ జరపాలని,అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయుల ఆన్‌డ్యూటికి సంబంధించిన డ్యూటీ సర్టిఫికెట్లపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొట్లు తెలిపారు.పేరుకే పేదలకు పిఎంశ్రీ బడిఅని, విద్యార్థులకు సరైన మూత్రశాలలు లేవని,అరకొర సౌకర్యాలతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ పాఠశాలలో నిర్వహించే బతుకమ్మ,వార్షికోత్సవం,ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ తదితర కార్యక్రమాలు తూతూమంత్రంగానే జరుగుతున్నట్లు వెల్లడించారు.పాఠశాలలో నిధులు,ఉపాధ్యాయుల పనితీరు,విద్యార్థుల కనీస సౌకర్యాలు వంటివాటిపై కలెక్టర్ దృష్టిసారించాలని,ఈ విషయాలపై వచారణ చేపట్టి,చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరినట్లు వివరించారు.




## బిసి బందుకు కాంగ్రెస్‌పార్టీ పూర్తి మద్దతు



చండూరు,17అక్టోబర్,(ప్రభాతవార్త): నేడు జరిగే బిసి బందుకు కాంగ్రెస్‌పార్టీ పూర్తి మద్దతు తెలిపినట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు.శుక్రవారం స్థానికంగా వారు మాట్లాడుతూ బిసి సమాజం హక్కులకోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనదని,వారి గళంవినిపించేందుకు,సమాన హక్కులు సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడూ వెనుకబడినవర్గాల పక్షాన నిలుస్తుందని,అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు బంద్‌కు సహకరించాలని కోరారు.

# రంగంతండాలో కనీస సౌకర్యాలు కరువు

గట్టుప్పల్,17అక్టోబర్,(ప్రభాతవార్త): నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని రంగండ్ల తండా ప్రజలు దశాబ్దాలుగా రోడ్లు, పాఠశాలలు,తదితర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.స్వాతంత్ర్యం వచ్చి78 సంవత్సరాలు గడిచినా ఈ తండాకు ఇప్పటివరకు రవాణా సౌకర్యం,,సిసి రోడ్లు,పాఠశాల,తదితర సౌకర్యాలులేవని తండావాసులు వాపోయారు.ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకుల్లో మార్పురాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సరైన రోడ్డు సౌకర్యంలేక అస్తవ్యస్త రహదారులమూలంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని చెబుతున్నారు.ఈ సందర్భంగా తండాకు చెందిన బాధితులలో లచ్చిరాం నాయక్ ఒకరని కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు.తమతండా హైద్రాబాద్ అంత దూరంలో కాకపోయినా అభివృద్ధిలో మాత్రం దూరంగా ఉందని,ఉద్యోగాలు,నీళ్లు,రోడ్లు,కనీస వసతులు కరువయ్యాయని,ఈ తండాపై ప్రభుత్వ అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో ఉప ఎన్నికల సమయంలో తండావాసులు ఎన్నికలను బహిష్కరించగా,అప్పుడు కెటిఆర్ వారంరోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని,కంకర వేసి ఆగిపోయి రెండేళ్ల గడిచాయని ఆరోపించారు.తండాలో పాఠశాలలులేక చిన్నపిల్లలు చదువుకు దూరం అవుతున్నారని,వైద్య సదుపాయంలేక అనారోగ్య సమయంలో గ్రామానికి రావడమే నరకయాతనగా మారిందని ప్రజలు బాధను వ్యక్తంచేస్తున్నారు.ఇకనైనా రంగంతండా అభివృద్ధివైపు దృష్టి సారించాలని,రోడ్లు,ప్రాథమిక పాఠశాల,వైద్య సదుపాయం కల్పించి గిరిజనుల బతుకులకు వెలుగు ఇవ్వాలని తండావాసులు ప్రభుత్వాన్ని,ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

# అలుపెరగని పోరాట యోధుడు ఎర్ర రవి



చింతపల్లి,17అక్టోబర్,(ప్రభాతవార్త): అలుపెరగని పోరాటయోధుడు కామ్రేడ్ ఎర్ర రవిఅని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు,ముదిగొండ మురళిలు అన్నారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లాఉపాధ్యక్షుడు ఎర్ర రవి 11వ వర్ధంతి సందర్భంగా చింతపల్లి మండలసమితి ఆధ్వర్యంలో ఆయన స్మారకస్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎర్ర రవి విద్యార్థుల హక్కులకోసం, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఐక్యపోరాటాలు నిర్వహించి విజయం సాధించడం జరిగిందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా పాల్గొన్నారని,సమ సమాజంకోసం,శాస్త్రీయ విద్యావిధానంకోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం, రైతులు,కార్మికులకోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు.ఆయన మరణం విద్యాలో కానికి,ఉద్యమానికి తీరని లోటన్నారు.ఆయన ఆశయసాధన కోసం నేటి విద్యార్థులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంషుద్దీన్,నాయకులు ఎర్ర చిన్న,కోటేష్,మురళి, కిరణ్,మహేష్,భవ్య,మనీషా,తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిపై అక్రమ కేసులు సరికాదు...



చండూరు,17అక్టోబర్,(ప్రభాతవార్త): సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డిపై కక్షసాధింపు చర్యలు సరికాదని చండూరు మండల అఖిలపక్ష నాయకులు ముక్తకంఠంతో ఖండించారు.శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమకేసులు ఎత్తివేయాలని,మీడియాపై కక్షసాధింపు చర్యలు సరికాదని వివిధ పత్రికల జర్నలిస్టులు అఖిలపక్ష నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం ఏవో పద్మకు వినతిపత్రం అందజేశారు.ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపిపి తోకల వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీసే పనిలో అధికారపక్షానికి వ్యతిరేకంగా వార్తలురాస్తున్నారని పత్రికా రిపోర్టర్లను వేధించడం సరైనది కాదన్నారు.టిఆర్ఎస్‌పార్టీ మీడియాకు అండగా ఉంటుందని అన్నారు.అదేవిధంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్యమాట్లాడుతూ అధికారపార్టీ దాడులను ఖండిస్తూ,సిపిఐ పార్టీ మీడియాకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ మండలకార్యదర్శి నలపరాజు సతీష్,బిఆర్ఎస్ నాయకులు కురుపాటి సుదర్శన్,పెద్దగోని వెంకన్నగౌడ్,బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,వివిధ పత్రికల రిపోర్టర్లు బోయిపల్లి చంద్రశేఖర్,కర్నాటి వెంకటేశం,వంగూరి నగేష్,గంట శ్రీనివాస్, వరికుప్పల సురేష్,బోయిపల్లి రమేష్,కల్లెం సురేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమీలమ్మ మృతి బాధాకరం

చింతపల్లి,17అక్టోబర్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పున్రెడ్డి సుమతిరెడ్డి అత్తగారైన పున్రెడ్డి ప్రమీలమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రమీలమ్మ దశదినకార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్‌పార్టీ సోనగంటి గోవర్ధనాచారి,మేకల వెంకటయ్య,నసర్లపల్లి రేషన్ డీలర్ వంబల వెంకటయ్య,తదితరులు ఉన్నారు.

## సిపిఆర్ తో వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చు

హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త



:సి పి ఆర్ (కార్డియో పల్మనరీ రిససి టేషన్) తో గుండె పోటుతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి, ప్రాణాలను కాపాడవచ్చని అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ అష్రఫ్ తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన లేదా గుండె కొట్టుకోవడం ఆగిపోయిన సందర్భంలో వెంటనే స్పందించి సిపిఆర్ చేయడం వల్ల శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు, ముఖ్యంగా మెదడుకు రక్తం ప్రసరణ సక్రమంగా జరిగేలా చేసి మనుషుల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ సి పి ఆర్ చేసే క్రమంలో ముందుగా ఛాతీ పై గట్టిగా,వేగంగా చేతులను ఒకదానిపై ఒకటి ఉంచి, నిటారుగా ఛాతీ మధ్యలో ఉంచి, నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఒత్తిడి చేయాలని అన్నారు.ఇలా చేయడం ద్వారా హాస్పటల్ కి వెళ్లే లోపు వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చని సి పి ఆర్ విధానాన్ని చేసి ఈ సందర్భంగా ప్రదర్శించారు.విద్యార్థులు సిపిఆర్ పట్ల అవగాహన పెంచుకొని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తుల ప్రాణాలు కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్ ఉపాధ్యాయులు శ్రీదేవి,జనార్దన్ రెడ్డి, అన్వేష్, శేష గిరి, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## బిసి బంద్‌ను విజయవంతం చేయండి...

కొండమల్లేపల్లి,17అక్టోబర్,(ప్రభాతవార్త):



శనివారంరోజున చేపట్టే బిసి బంద్‌ను విజయవంతం చేయాలని,బిసి బంద్‌కు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని కొండమల్లేపల్లి కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ కైసర్‌ఖాన్ అన్నారు.మండలంలో స్థానిక వ్యాపార సముదాయాలు,ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు అన్నీ బంద్‌కు సహకరించి మద్దతు ఇవ్వాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ప్రతి ఒక్కరూ బందులో పాల్గొని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్‌సిఎం ఆర్గానిక్ ఉత్పత్తులపై అవగాహన

చండూరు,17అక్టోబర్,(ప్రభాతవార్త):



స్వదేశీ ఆర్‌సిఎం ఆర్గానిక్ ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చండూరు ఎస్‌బిఐ బ్యాంకుముందు కొత్త మార్కెట్లో ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం స్టోర్ యాజమాన్యం పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి పురుషోత్తం



**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 17** కేతేపల్లి మండలంలో ధ్యానంకొనుగోలు కేంద్రాలు చీకటిగూడెం, కొర్లపాడు, ఇనుపాముల, కొండకింది గూడెం. ఈ రోజు కేతేపల్లి మండల పరిధిలోని వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేతేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.పురుషోత్తం క్షేత్ర పర్యటన చేయటం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో రైతులతో ధాన్యం కొనుగోలు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకోవటం జరిగింది. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని తాళు గింజలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే మిల్లులకు పంపించ వలసిందిగా తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా ధాన్యం తేమశాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు విషయంలో రైతులకు అవగాహన కల్పించటం జరుగుతున్నదని తెలిపారు.పత్తి రైతులకు సూచన. మండలంలోని పత్తి సాగు చేసిన రైతులు అందరూ కూడా ఈసారి తప్పనిసరిగా కాపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత మాత్రమే సంబంధిత మిల్లులకు తమ పత్తి అమ్మకానికి తీసుకొని వెళ్ళగలరు. అదేవిధంగా పత్తి రైతులు తమ ఫోన్ నెంబర్ మార్చుకోవాలి అంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలకు వస్తున్నారు కావున వారిచే మార్పించుకోగలరు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, పాస్ మానిటరింగ్ ఆఫీసర్ వంశీ,ఏఈఓ నాగరాజు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.




## బాధితులకు ఎల్ఓసి అందజేత



**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 17** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న కేతేపల్లి మండలం చెర్కుపల్లి గ్రామానికి చెందిన వల్లపు పద్మ రెండు లక్షల రెండు లక్షలయాభై వేలు, వలదాసు వెంకటమ్మకి ఒక లక్షరూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ద్వారా మంజూరైన కాఫీ ను నేడు కుటుంబ సభ్యులకు అందజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోటా పుల్లయ్య, రాష్ట్ర పురగిరి క్షత్రియ అసోసియేట్ అధ్యక్షుడు కోట మల్లికార్జున్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్, నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

**కట్టంగూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మండల ప్రాథమిక



వైద్యాధికారి పి.వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలం లోని ఈదులూరులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అత్యవసర సమయంలో సిపిఆర్ చేస్తే ప్రమాదం నుంచి కాపాడవ చ్చు అని తెలిపారు. గుండె దడ ఆగిన వ్యక్తికి ఛాతిపై ఒత్తిడి ఇవ్వడం, కృత్రిమ శ్వాస ఇవ్వడం పై విద్యార్థులకు ప్రాక్టికల్ గా వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం బి.నర్సిరెడ్డి, సి హెచ్ ఓ వి.నరసింహారావు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పి రాములు, లయన్స్ క్లబ్ సభ్యులు తవిడబోయిన నరసయ్య, శ్యామల హరీష్, మద్ది ఉపేందర్ రెడ్డి, కడవేరు మల్లికార్జున్, ఉపాధ్యాయులు బాలరాజు, వెంకటేశ్వర్లు భూలక్ష్మి,జగదీష్, రమేష్, వెంకులు, హరిచంద్రారెడ్డి మాణిక్యం,రాజేందర్, ఆశా వర్కర్లు వెంకటమ్మ, విజయలక్ష్మి, అనిస్ ఫాతిమా ఉన్నారు.

## ముగ్గురు పిల్లల వారికి అవకాశం కల్పించడం హర్షణీయం

**కట్టంగూర్ అక్టోబర్ 17, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి అవకాశం కల్పిస్తూ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉపాధ్యక్షులు, సామాజిక కార్యకర్త చెరుకు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ బి సి లా పక్షపాతి అనడానికి ఇది మరో నిదర్శనమని, ఈమధ్య కాలంలో బీసీ లకు 42!! రిజర్వేషన్ ఇవ్వడం ఒక ఎత్తు అయితే ముగ్గురు పిల్లలు ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తే అవకాశం కల్పించడం మరో గట్టమన్నారు. ఎక్కువగా ముగ్గురు పిల్లలు బి సి ,య,సి, యస్ టీ, బహుజన వర్గాల వారి కుటుంబాల్లో ఉంటారని, వారికి అవకాశం కల్పించాలని దూరదృష్టితో ఆలోచించి నిర్ణయం తీసుకోవడం చాలా మంచి నిర్ణయని చెరుకు శ్రీనివాస్ వెల్లడించారు.

## బీసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

### నేటి తెలంగాణ బంద్ ను జయప్రదం చెయ్యండి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 17** నార్కెట్పల్లి మండలం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అందోజు మహేందర్ అధ్యక్షతన జరిగిన సన్నాహాక సమావేశం లో అఖిలపబిసి కుల సంఘ నాయకులు మాట్లాడుతూ బీసీలకు మేమెంతో మాకంత వాటాను రాజకీయ, విద్యా , ఉద్యోగ , ఉపాధిలలో 42!! శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఈ 42!! రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పై హైకోర్టు స్టే విధించినందుకు గాను నిరసనగా ఈనెల 18వ తారీఖున జరగబోయే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూఆత్మగౌరానికి నిదర్శనం ఈ రాష్ట్ర బంద్ అన్నారు . 9వ షెడ్యూల్లో చేర్చి చట్టసభలో స్థానిక సంస్థల రిజర్వేషన్ లో అమలు చేసి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు . నేటి రాష్ట్ర ఖిమండల బీసీ కుల సంఘాల జెఎసి బంద్ తో పాటు వంటా వార్పు, చేతివృత్తిదారుల నిరసన తెలపాలని కుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వేముల నరసింహ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ముద్దం నరసింహ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, రజక సంఘం జిల్లా నాయకులు సట్టు సత్తయ్య, చెన్నారపు సత్తయ్య,ప్రజ్ఞాపూరం సత్య నారాయణ, పద్మశాలి సంఘం గర్దాసు వెంకటేశ్వర్లు, రజక సంఘం సీనియర్ నాయకులు మిర్యాల రాములు,యాదవ్ సంఘం సీనియర్ నాయకులు బెల్లి లింగయ్య,నిమ్మనగోటి వెంకన్న,విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులుచొల్లేటి శ్రీనివాసాచారి, నాయి బ్రాహ్మణ మండల సంఘం అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీనివాస్,శాలివాహన సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులుఅద్దంకి శ్రీశైలం చారి, సమాచార హక్కు చట్టం నకిరేకల్ నియోజకవర్గంగడగోజు సత్యనారాయణ చారి,నార్కెట్పల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రజ్ఞాపురం రాము పాల్గొన్నారు .

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

**చిట్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోనీ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో దీపావళి పండుగ ను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక అమావాస్య రోజున దీపావళి పండుగను జరుపుకుంటామని, ఈ పండగలో పూర్వకాలం నుండి శాస్త్రీయ విజ్ఞానం దాగుందని తెలియజేశారు. కాలానుగుణంగా దక్షిణ భారత దేశంలో వచ్చే అంటు వ్యాధులను రకంచు కోవడానికి పూర్వకాలంలో పంచ తైలాలను ఉపయోగించి



మానవాళికి అంటు వ్యాధులు రాకుండా ఈ పండుగ నివారించేదని, ఇటువంటి శాస్త్రీయ విధానం భారత దేశంలో తప్ప ఇంకా ఏ దేశంలో లేదని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెపిజి ముగిసిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ

**కట్టంగూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త,**

మండల కేంద్రాలను కట్టంగూర్ లోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధిహామీ పనులపై ఓపెన్ ఫోరం నిర్వహించారు. గత పది రోజులుగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో జరిగిన 15వ విడత సామాజిక తనిఖీలో మండల వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల ద్వారా చేపట్టిన రూపాయలు ఆరు కోట్లకు సంబంధించిన పనులపై ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం




నిర్వహించిన నివేదికను ఓపెన్ ఫోరంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఎం. వేణు, అదనపు పీడి యామిని, డివివో చకిలం వేణు గోపాలరావు, ఎంపీడీ వో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ గౌతమి, ఎస్.ఆర్.పి. సాయిలు, ఎంపీఓ స్వరూపారాణి , ఏపీవో కడెం రామ్మోహన్, అన్ని గ్రామాల కార్య దర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు వినియోగించుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్





**దేవరకొండ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:** రైతులు తమ పత్తిని విక్ర యించేందుకు కపాస్ కిసాన్ యాప్ ను వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన దేవరకొండ మండలంలో పత్తి చేలను పరిశీలించి, పత్తి రైతులతో మాట్లాడారు. ప్రతి పత్తి రైతు తాము పండించిన పత్తి పంటను కపాస్ కిసాన్ యాప్ ద్వారా నమోదు చేసుకొని స్వయంగా సిసిఐకి పత్తిని అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ను ఎలా డౌన్లోడ్ చేసుకోవాలో స్వయంగా రైతులకు వివరించారు. రైతులు తమ మొబైల్ నెంబర్ ను సరి చూసుకోవాలని, సరైన మొబైల్ నెంబర్ లేకపోతే వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించి సరైన మొబైల్ నెంబర్ ను నమోదు చేసుకోవాలని చెప్పారు. అనంతరం దేవరకొండ పట్టణంలో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కపాస్ కిసాన్ యాప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ఏఈవోలు అభిలాష్, బాలాజీ, నీలిమ ఉన్నారు.

# రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత సోమగాని శంకర్ గౌడ్ సతీమణి కన్నుమూత

**నల్గొండ టౌన్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



ప్రముఖ విద్యావేత్త, రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత, గౌడ సంఘం మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమగాని శంకర్ గౌడ్ సతీమణి మంజుల కన్నుమూసారు. గత కొంతకాలంగా అనారోగ్యంమతో బాధపడుతున్న ఆమె శుక్రవారం తెల్లవారుజామున ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సోమగాని శంకర్ గౌడ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో మూడు దశాబ్దాలపై కాలం క్రితం రాఘవేంద్ర విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరో పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యా బోధనతో విశేష సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్న విషయం విదితమే. శంకర్ గౌడ్ సతీమణి మంజుల పరమపదించారన్న వార్త ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉండగా నల్లగొండ విద్యానగర్ లోని శంకర్ గౌడ్ నివాసంలో దివంగత మంజుల పార్థివ దేహానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, గౌడ సంఘం నాయకులు, బంధు మిత్రులు నివాళులర్పించి సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కాగా దివంగత మంజుల అంత్యక్రియలు శనివారం ఉదయం 9గంట లకు నల్లగొండ మండలం దండంపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో జరుగుతాయని సోమగాని శంకర్ గౌడ్, సోమగాని ఆదిత్య స్వామ్రాట్, కుటుంబ సభ్యులు తెలిపా రు.

# బీసీలకు న్యాయం చేయడంలో ముందున్నది బీజేపీయే

### బీసీ జేఏసీ బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు!!

### ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్



**చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** బీసీలకు న్యాయం చేయడంలో ముందున్నది బీజేపీయే అని, బీసీ వర్గాల అభ్యున్నతే మా లక్ష్యమని పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్ అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బంద్ విజయవంతం కావడానికి పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యత ప్రదర్శించాలని పిలుపు నిచ్చారు. బీసీ వర్గాలకు గౌరవం, హక్కులు బీజేపీ కల్పించిం దన్నారు. బీసీ ప్రధానమంత్రి, బీసీ ఉప రాష్ట్రపతి, 27 మందిని మంత్రులుగా నియమించిందని, బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించిందని గుర్తుచేశారు. బీసీల సంక్షేమం కోసం కులగణన చేపట్టి వారికి న్యాయం చేకూర్చేది కూడా బీజేపీయే అని ఆయన స్పష్టం చేశారు.

# బాల్య మిత్రుడి మృతికి నివాళి

### కుటుంబానికి ఆర్థిక చేయూత



**చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి నర్సింహా మృతి చెందాడు. విషయం తెలుసు కున్న ఆగ్రామంలోని జడ్పీహెచ్ఎస్ 19992000 విద్యా సంవత్సరంలో ఆయనతో పాటు పదో తరగతి చదువుకున్న బాల్య మిత్రులు ఆయన నివాసానికి వెళ్లి నర్సింహా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. బాల్య మిత్రుడు, సీనియర్ పాత్రికేయుడు కాసోజు శంకరాచారి రూ.10వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో బాల్య మిత్రులు ఆవుల శ్రీను, వడ్డగాని సైదులు, వీరమల్ల శ్రీను, ఐతగాని వేణు, మిరియాల మల్లికార్జున్, చెన్నోజు సుందరాచారి, వడ్డేపల్లి నగేష్, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

### - డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్



**చిట్యాల రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 18వ తేదీన నిర్వహించే బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన డివైఎఫ్ఐ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీల హక్కులను కాదని, రిజర్వేషన్లను అడ్డుకుంటూ నాటకాలు ఆడుతోందని తీవ్రంగా విమర్శించారు. బీసీల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా నేటి బీసీ బంద్‌కు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్, మేడి రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# రిజర్వేషన్ల సాధనకై 18న బంద్ ను విజయవంతం చేద్దాం

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఆదేశానుసారం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నీలం వెంకట మధు ను నియమించడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి మధు మాట్లాడుతూ.. నా నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో 42!! బీసీ రిజర్వేషన్లు రక్షి ంచుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఈనెల 18న తెలంగాణ బంద్ కు మద్దతు తెలుపుతుందన్నారు. అగ్రకులాల చేస్తున్న దాడిని తిప్పి కొట్టాలంటే మన బీసీలందరూ ఐక్యతతో మన జెండాలను పక్కనపెట్టి ఒకటే ఏజెండాతో ఇచ్చే బిక్ష కాదు ఇది మన హక్కు అన్నారు.

# కపాస్ కిసాన్ " యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకోండి

### పానగల్ క్లస్టర్ ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్



**నల్గొండ రూరల్ అక్టోబర్ 17, ప్రభాతవార్త:** పత్తి రైతులు "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి అబ్దుల్ వాసి సత్తార్ కోరారు. శుక్రవారం నల్గొండ మండలం గొల్లగూడెంలో రైతులకు కపాస్ యాప్ గురించి ఆయన అవగాహన కల్పించారు. ఏఈఓ మాట్లాడుతూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా పత్తి రైతులకు కల్పించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పి) పథకం ప్రయోజనాలు పొందడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కాబట్టి రైతులు కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రు.

# సిపిఆర్ ప్రాణాలను నిలిపే ప్రక్రియ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 17** ఆపదలో అత్యవసర చికిత్సలే మనిషి ప్రాణాలను కాపాడతాయని నార్కట్పల్లి మండలం వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం నార్కెట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ కూడా సిపిఆర్ పై పూర్తి అవగాహన కలిగి ఉండి అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను రక్షించేందుకు ఉపయోగించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి, అదేవిధంగా సిపిఆర్ చేసే ప్రక్రియలు అందరికీ చూయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది వెంకటేశం, రవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ బందును విజయవంతం చేయాలి

*బొమ్మలరామారం అక్టోబర్ 17 ప్రభార్తవార్త*

:తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ నాయకులు ఈనెల 18న జరిగే బందును విజయవంతం చేయాలని మండల బీసీ జేఏసీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో బిసి అ ఖిలపక్ష నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42!! స్థానిక సంస్థల్లో కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయగా ఈ నిరసనగా రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో హైకోర్టులో స్టే తీసుకొని రావడం బీసీలకు 42 శాతం కాక పాత రిజర్వేషన్లు 27 ఇస్తామనడం బీసీలకు అన్యాయం చేసినట్టేనని 42 శాతం రిజర్వేషన్ కోసం చట్టబద్ధమైన జీవన తెచ్చే వరకు స్థానిక ఎలక్షన్లకు బీసీలు దూరంగా



ఉండాలని పిలుపునిచ్చారు నేడు జరిగే బంధు ను ప్రతిబిసిబిడ్డ విజయవంతం చేయాలని వారన్నారు... ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వివిధ కులాల అధ్యక్షులు పాల్గొన్నారు....

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

: స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం

*రామన్నపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే బోగారం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, స్థానిక అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తాసిల్దార్ లాల్ బహదూర్, నాయకులు రామిని రమేష్, జినుకల ప్రభాకర్ ,కోట సుధాకర్, బట్టే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

*రామన్నపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుస్తున్న లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు మండల కార్యాలయంలో జరిగిన మండల మహాసభకు శుక్రవారం ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల మూలంగా పని గంటల విధానం పెరిగి కార్మికులు శ్రమ దోపిడీ గురవుతున్నారని, హక్కుల కోసం ప్రశ్నించకుండా కార్మిక సంఘాలు పెట్టుకోకుండా, పోరాటాలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. ప్రజాస్వామిక హక్కుల్ని కాలరాసే నూతన చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక లోకమంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక



వ్యతిరేక విధానాలపై సిఐటియు అనునిత్యం పోరాటాల నిర్వహిస్తూ కార్మికుల పక్షపాతిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగి సోములు, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కోట సంధ్యారాణి, నాయకులు బందెల బిక్షం, నకిరేకంటి రాము, వంగాల మారయ్య, బుడ్డ ప్రసాద్,జయమ్మ, బూడిద బిక్షం, వేముల సైదులు, బైకాని నర్సింహా, గాదె ఎల్లయ్య, పాలం అంజయ్య, వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ బాధిత రైతులకు న్యాయం చేయాలి అలైన్మెంట్ మార్పుపై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త*

:బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకపక్షంగా రూపొందించిన త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ ను కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మారుస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన మాటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని మాజీ శాసనసభ్యులు, సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో త్రిబుల్ ఆర్ బాధిత రైతులతో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాదిమంది బాధితుల సమక్షంలో నిర్వహించిన సామూహిక నిరాహార దీక్ష, వంటావార్పు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతారాములు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర



కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, త్రిబుల్ ఆర్ నిర్వాసితుల నాయకులు అవిశెట్టి పాండు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గభ్యులు మాటూరు బాలరాజు, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, గంగదేవి సైదులు, గడ్డం వెంకటేష్, సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు, శ్రీనివాస రెడ్డి, నాయకులు పల్లెర్ల అంజయ్య, వనం రాజు ఈర్లపల్లి ముత్యాలు, రైతులు పాల్గొన్నారు.

## సీజే గవాయి పై దాడి చేసిన వ్యక్తి శిక్షించాలి

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17, ప్రభాతవార్త:*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా సుప్రీంకోర్టు సీజే గవాయిపై దాడికి నిరసనగా మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది, దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా



శిక్షి ంచాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, బిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, చెరుకు నరసింహ,ఐతేరాజు బిక్షపతి, కుమ్ము లక్ష్మణ్, దయాకర్, వడ్డేపల్లి యాదగిరి, బిక్షపతి, గంగయ్య, పోతగల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గవాయిపై దాడి చేసిన మతోన్మాదిని శిక్షించాలి

*అడ్డగూడూరు,అక్టోబర్ 17 ప్రభాతవార్త*

:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై దాడి చేసిన మతోన్మాది న్యాయవాది రాజేష్ కిషోర్ అనే కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు మాదిగ డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా తహశీల్దార్ కార్యాలయం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ చేపట్టారు. సిబిఐతో విచారణ జరిపించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిజెఐ దాడి చేసిన వారిని కేసు నమోదు చేసి శాశ్వతంగా బార్ కౌన్సిల్ నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాలెంల నరేష్, సీనియర్ నాయకులు గజ్జల్లి రవి, బాలెంల రాజు, దర్శనాల సతీష్, బుర్ర అనిల్, పరశురాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## విజ్ఞాన పరీక్షల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

*రామన్నపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



సేవా విభాగం ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పరీక్షలు 2025 లలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థులు వి. శరణ్ తేజ్ ( 8వ తరగతి) జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి, ఎస్.సింధు ( 9వ తరగతి) తృతీయ బహుమతి, కె గీతాంజలి, బి. ప్రణీత్ రెడ్డి కన్సోలేషన్ బహుమతులు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. జిల్లా స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు డి .ఈ. ఓ సత్యనారాయణ బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, మల్లేష్, అలీం, ప్రవీణ్ , పూనం దాస్, ఉమారాణి, మహాలక్ష్మి ్మ, లావణ్య, లక్ష్మీ ్మదేవీ, వినోద, ఫరియా, కరుణ, శ్రావణి, విజయలక్ష్మి ్మ, మమత, చైతన్య, శైలజ , టి లావణ్య , మాధవి ,బి. మమత, కవిత, ఉమారాణి , అనూష, రేణుక, కళ్యాణి తదితరులు విద్యార్థులను అభినందించారు

## బందుకు మద్దతు ప్రకటించిన బార్ అసోసియేషన్

*భువనగిరి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :*




నేడు నిర్వహించనున్న బీసీ బందుకు యాదాద్రి భువనగిరి బారసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులను, వివిధ బిసి కుల సంఘాలను కలుపుకొని జిల్లాలోని అన్ని ప్రాంతాలలో వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో నేడు నిర్వహించ తలపెట్టిన బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ జిల్లా న్యాయవాది, జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేన్ అధ్యక్షులు వల్లందాస్ వెంకటయ్య గౌడ్, కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు వై రేణుక, సీనియన్యాయవాదులు నాగారం అంజయ్య, హరిప్రియ,గిరి,నరేష్, ఐలయ్య,బబ్బురి హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బందును జయప్రదం చేయాలి

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17, ప్రభాత వార్త:*

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపరచని నేపథ్యంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు నేటి బందుకు సహకరించి విజయవంతం చేయాలని బిసి సంఘం నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ పిలుపునిచ్చారు.



# ధనుంజయ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

మిర్యాలగూడ. అక్టోబర్ 17 ప్రభాతవార్త

సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలోమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచాలంటూ జర్నలిస్ట్ లు నినాదాలు చేశారు.అనంతరం పలువురు జర్నలిస్ట్ లు మాట్లాడుతూ..రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందన్నారు. సాక్షి కార్యాలయనికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదే విధంగా ఏపీలో సాక్షి టివి ప్రసారాలను కూడా అడ్డుకుంటుదన్నారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు వాడపల్లి రమేష్. ఎం డి అస్లాం. అయ్యుబ్. ఖాజా నాజీముద్దీన్. నామిరెడ్డి నరేందర్ రెడ్డి జంగా లక్ష్మణ్ యాదవ్. రంగా శ్రీనివాస్. సునీల్. కాతోజు నాగాచారి. రాచకొండ రమేష్ బాలాజీ రావు. కరుణాకర్. అశోక్. వేణుగోపాల్ రెడ్డి. వెంకన్న. రామకృష్ణ. యాదగిరి. శేఖర్. వెంకటేశ్వర్లు. హరీష్. తోఫిక్. రఫీ. ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ఎస్సార్ ప్రభంజనం

మిర్యాలగూడ. అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఫస్ట్ సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సార్ డిజి పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి ప్రభంజనం చాటారు. హైద్రాబాద్ లోని శంకర్పల్లిలో ఫస్ట్ సౌత్ ఇండియా సంస్థ అండర్14 కరాటే చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించగా 8వ తరగతి విద్యార్థి షేక్ హంజా కటాస్ విభాగంలో మొదటి బహుమతిని, 7వ తరగతి విద్యార్థి షేక్ హాజీబాబా కుమిటి (ఫైటింగ్) లో గోల్డ్ మెడల్ సాధించాడు. రెండు విభాగాలలో పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్లు సాధించడం పట్ల జోనల్ ఇంచార్జ్ స్నేహలత, ప్రిన్సిపల్ జానీలు హర్షం వ్యక్తం చేస్తూ బంగారు పథకాలు సాధించిన విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ కోచ్ మధును శుక్రవారం పాఠశాలలో ప్రత్యేకంగా అభినంధించారు.

## ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్లాంట్ బహుకరణ

మిర్యాలగూడ. అక్టోబర్ 17 ప్రభాతవార్త



పట్టణం లోని హనుమాన్ పేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పొదిలి వెంకటయ్య, రత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ని ఎం ఈ ఓ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వవిద్య బలోపేతానికి దాతలు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. వాటర్ ప్లాంట్ బహుకరిం చిన పొదిలి శ్రీనివాసరావు, విశాలాక్షి , పొదిలి హరిబాబు, వెంగమాంబ, పొదిలి నాగరాజు, అనితలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ బాలు, ఉపాధ్యాయులు నాగమణి, సాజిద్, సలీమా భాగ్యలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 108 సిబ్బంది తెలిపారు.శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మార్నింగ్ వాకింగ్ కు వచ్చిన వాళ్లకు సిపిఆర్ పై 108 సిబ్బంది ఈఎంటి విశ్వం, పైలెట్ అభిలాష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండె హృదయ స్పందన ఆగిపోయినప్పుడు శ్వాస ప్రక్రియ నిలిచిపోవడంతో వ్యక్తి కింద పడిపోతాడని వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా నిండు ప్రాణాన్ని నిలుపుకునే అవకాశం ఉందని అన్నారు. సిపిఆర్ పై ముఖ్యమైన సలహాలు అందించిన సందర్భంగా మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి

మాడుగులపల్లి, అక్టోబర్ 17ప్రభాతవార్త



పత్తి రైతులు,సీసీఐ కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లో, మద్దతు ధరకు అమ్మాలంటే, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ను, ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని, వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ ప్రకారం సంబంధిత తేదీలలో, మార్కెట్ కుతీసుకుపోవాలని, రైతులు తమ మొబైల్ నంబర్ ను యాక్టీవేషన్ ఉండే విధంగా చూసుకోవాలని,లేనియెడల ఏఈఓ ల వద్ద మొబైల్ నంబర్ నుయాక్టీ వేషన్ చేయించుకోవాలని,మండల వ్యవసాయ అధికారి శివరాం మండల రైతులకు సూచించారు .పూర్తి వివరాల కొరకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## బీసీ బందుకు బీ ఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు



.మిర్యాలగూడ అక్టోబర్ 17 ప్రభాతవార్త

బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాల్సిందేనని కోరుతూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బందు కు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్న భీమోజు నాగార్జున చారి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, పట్టణ అధికార ప్రతినిధి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు చిర్ర మల్లేష్ యాదవ్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంలో బిజెపి పైన, రాష్ట్రంలో కాంగ్రెస్ పై ఉందని, రెండు పార్టీలు ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా అడ్డుకుంటుందన్నారు. మరోవైపు బీసీల బందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు బిజెపి మద్దతు తెలిపిందని ఈ రెండు పార్టీల వారు తలుచుకుంటే రిజర్వేషన్లు అమలు అవుతాయని అన్నారు. 42!! రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. బందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని కోరారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, గంగుల బిక్షం యాదవ్, గుడిసె దుర్గాప్రసాద్, పి ప్రసాద్, బాల సత్యనారాయణ ,నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఎండి షోయబ్, లింగంపల్లి చిరంజీవి, ఈశ్వరయ్య, దోనేటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి

అడ్డగూడూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:సీసీఐకి పత్తి అమ్మాలనుకుంటున్న రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని అడ్డగూడూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పాండురంగా చారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు స్వీయ మొబైల్ నెంబర్ తో రైతులు మిల్లు, తేదీని స్లాట్ బుకింగ్ లో ఎంచుకోవాలన్నారు. మొబైల్ నెంబర్ మార్పు కొరకు సంబంధిత ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

## మిర్యాలగూడ




## నవంబర్ 15 వరకు కొనసాగానున్న పశువైద్య శిబిరం పశు వైద్యాధికారి వినయ్ కుమార్

మాడుగులపల్లి,అక్టోబర్ 17ప్రభాతవార్త



పశువులలోసాధారణంగా,వాతావరణమార్పులలో భాగంగావ చ్చేవ్యాధులకు,పశువులలో చుడి నిలవక పోవడం, దూడలకు నట్టల మందులు,గాలికుంటు వ్యాధి నివారణకు, నవంబర్ 15 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక పశు వైద్యా శిబిరల ద్వారా టీకాలు వేయనున్నట్లు, శుక్రవారం మండలంలోని కొత్త గూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 100 కు పైగా పశువులకు చికిత్స, టీకాలు, మందులను అందచేసినట్లు, మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం లో సిబ్బంది శ్రీలత, రాకేష్, జయమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బంద్ నీ విజయవంతం చేద్దాం

గౌడ సంఘం మండల అధ్యక్షులు తాండార్ పల్లి నాగరాజు గౌడ్

మాడుగులపల్లి,అక్టోబర్ 17ప్రభాత వార్త



రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల పై కోర్టు స్టే ఇవ్వడని నిరసిస్తూ బీసీ సంఘాల, రాష్ట్ర నాయ ుకత్వం శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపుని వ్వడం తో మండలంలోని, వ్యాపార సముద ాయాలు,వివిధ వర్గానా యకులు ,యువత ప్రతి ఒక్కరు స్వచ్చంద బందుకు సహకరించాలని గౌడ సంఘం మండల అధ్యక్షులు తాండార్ పల్లి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు.

## సీ జే ఐ పై చెప్పు విసిరిన వ్యక్తి ని శిక్షించాలి



మిర్యాలగూడ. అక్టోబర్ 17 ప్రభాతవార్త

సుప్రీం కోర్టు సీ జే ఐ పై చెప్పు విసిరిన రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాదిగ అన్నారు. ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు శుక్రవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ సీజే ఐ పై దాడిని రాజ్యాంగం పై దాడి గా పరిగణించాలన్నారు. దాడి ఘటన పై రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ సురేష్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో హెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు అహ్మద్ ఖాన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి పేరుమల్ల కుమారి, నాయకులు శ్యాము, సురేందర్ ఉబ్బపల్లి ఎల్లయ్య, రాజ్ కుమార్, ఉబ్బ పెల్లి శంకర్, శరత్ కుమార్,మంద శివ, ఏడుకొండలు, దైద శ్రీకాంత్,సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 25 న ఉద్యోగ మేళా కు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ నరసింహ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాత వార్త : ఈ నెల 27న నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా ఉద్యోగమేళా కు పటిష్ట పోలీసు భద్రత, బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ఉద్యోగమేళ నిర్వహణ ప్రాంతాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా తో పాటు చుట్టు పక్కల జిల్లాల నుండి 20వేల వరకు అభ్యర్థులు ఈ మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అవ కాశం ఉన్నందున పోలీసు పటిష్ట బందోబస్తు తో పాటు ట్రాఫిక్



క్రమబద్ధీకరణ ఏర్పాట్లను పోలీ స్ అధికారులతో సమీక్ష చేస్తు న్నట్లు తెలిపారు. ఉద్యోగ మేళా కు ఎలాంటి అంతరాయం లేకుం డా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సింగరేణి క్యాలరీస్, రాష్ట్ర డిజిట ల్ ఎంప్లాయిమెంట్ అథారిటీ ఆధ్వర్యంలో 150 కంపెనీ లు ఈ ఉద్యోగ మేళను నిర్వహిస్తున్నా రని వారికి పోలీస్ సహకారం పూర్తిస్థాయిలో అందిస్తున్నామ న్నారు. నిరుద్యోగ యువత ఈ ఉద్యోగమేళా అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని ఈ అవకాశాన్ని విజయాలుగా మలుచు కోవడం మన సామర్థ్యం పై ఆధారపడి ఉందని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసపూరిత మాట లు వ్యక్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దు అని ఎస్పి నరసిం హ అన్నారు. ఈ కార్యక్ర మంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రా జు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సై మోహన్ బాబు, శానిటరీ ఇన్స్ పెక్టర్, ఇతర అధికారులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, కోతి సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# సుప్రీంకోర్టు జడ్జి పై దాడి చేయడం న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమే



నేరేడుచర్ల అక్టోబర్ 17 ప్రభాతవార్త సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై చేసిన దాడిని న్యాయవ్యవస్థ పై దాడి చేయడమేనని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ లు అన్నారు శుక్రవారం నేరేడుచర్లలో తహసీల్దారు కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమేనని, మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని,మన రాజ్యాంగం పై దాడి చేయడమేనని మన లౌకిక వ్యవస్థ పై దాడి చేయడమేనని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కిషోర్ రాకేష్ పై తీవ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కోర్టు హాల్లోనే సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఇంజమూరి శంకర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ చందమళ్ల గోపి అపరారపు వెంకన్నసాయి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ఏడుకొండల వాడి కళ్యాణ మహోత్సవం..

నేరేడుచర్ల అక్టోబర్ 17 ప్రభాతవార్త నేరేడుచర్ల లో ని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగాకన్నుల పండువగా వేదమంత్రాలతో నిర్వహించారు. ఆలయ వార్షికోత్స వం సందర్భంగా ఆలయ ధర్మకర్త పొల్సాని శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి ఆయన బృందం కళ్యాణోత్సవాన్ని జరిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీదేవి భూదేవి ఉభయ దేవేరులను అధిష్టింపజేసి భక్తుల సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్తంగా కన్నుల పండువగా కళ్యాణోత్స వం జరిగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు పట్టణ పరిధి నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తీర్థప్రసాదాల



పంపిణీ అనంతరం భక్తులు స్వామి వారలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారుఈ కార్యక్రమం లో కొణతం వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, రాచకొండ శ్రీనివాసరావు, రాచకొండ అంజయ్య రాచకొండ రామ కోటేశ్వరరావు, కొణతం సీతారాం రెడ్డి, పులిజాల వెంకట రమణారావు, కొణతం ఆదిరెడ్డి, బోనగిరి అంజయ్య, మాశెట్టి సైదయ్య, కట్టా సైదిరెడ్డి, కత్తి శ్రీనివాసరెడ్డి, యామిని వీరయ్య,



బాలా వెంకటేశ్వర్లు, ఊటుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ్య, పొల్సాని గోపాలకృష్ణ, వెంపటి వెంకన్న, గుండా సత్యనారాయణ,నీలా శ్రీనివాస్,రాచకొండ శేఖర్, మాశెట్టి లక్ష్మయ్య, రాచకొండ చిన సీతారాం రెడ్డి, చందా కిషన్, నీలా రామ్మూర్తి, పోతుగంటి సత్యనారాయణ, కంది బండ శ్రీనివాసరావు ఒరుగంటి గణేష్,చేపూరి శ్రీనివాసచారి, సంద్ర నరసింహారావువచ్చ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాత వార్త : హుజూర్ నగర్ మార్కెట్ పరిధిలోని మఠంపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ సంతతో పాటు, అవసరమైన గోదాము లను, సీసీ రోడ్లను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అధ్య క్ష తన సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్



మాట్లాడు తూ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న మట్టంపల్లి మండలంలో వ్యవసాయ సంత ఏర్పాటు చేయాలని అలాగే మార్కెట్లో రైతులకు అవసరమైన గోదాం లు, సి సి రోడ్లు, విద్యుదీకరణ త్వరగా అందుబాటులో తీసుకు రావాలని పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం చేసినట్లు తెలిపారు. అలాగే మార్కెట్ పరిధిలో వున్న నియోజకవర్గంలోని చింతల పా లెం మండలంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం త్వరలో ఏర్పా టు చేయబోతున్నట్లు తెలిపారు రైతులు దళారులకు అమ్ముకో కుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తి ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకోవా లని పాలకవర్గం పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు 50 మందికి దుస్తులను అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలక కమిటీ సభ్యులు నాగుల మీరా, లచ్చిమల్ల నాగేశ్వరరావు రాయసల్ వెంకటరెడ్డి, జానకి రాములు, మోదాల వెంకన్న పి ఎ సి ఎ స్ చైర్మన్ రామచంద్రయ్య, శ్రీనివాసరావు, వెంకట్ నారాయ ణ, సెక్రెటరీ సంతోష్ కుమార్, నవీన్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ స్వయంభు శివలింగమునకు తాకిన సూర్యకిరణములు

మేళ్ళచెర్వు అక్టోబర్ 17ప్రభాత వా



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో గురువారం మరియు శుక్రవారం గర్భాలయంలో ఉన్న శ్రీ స్వయంభు శివలింగమునకు సూర్యకిరణములు సుమారు గంటసేపు తాకాయి. ఈ సందర్భంగా సూర్యచంద్రులకు నవగ్రహములకు శివపార్వతులకు ప్రత్యేక అభిషేకములు, విశేష అర్చనలు, ఆరాధనలు, పలుపూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగిళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి తో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి నిధులతో గ్రామాల అభివృద్ధి



మేళ్ళచెర్వు అక్టోబర్ 17 ప్రభాత వా మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ గ్రామసభలలో ఎం.పి.డి.వో ఖాజా అజగర్ అలీ, ఏ.పి.వో. కన్నెకంటి శైలజ మాట్లాడుతూ ఉపాధిహామి పనులు చేయుటకు పనుల గుర్తింపు గ్రామసభలను అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఉపాధి నిధులతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని కూలీల కుటుంబాలు అభివృద్ధి చెందాలని వ్యవసాయ భూములు అభివృద్ధి చెందాలని కోరారు.ఈ గ్రామసభలలో కార్యదర్శులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలలో పశువులకు టీకాలు వేయించాలి

మేళ్ళచెర్వు అక్టోబర్ 17 ప్రభాత వా



మేళ్ళచెర్వు పశువైద్యశాలలో శుక్రవారం జరిగిన గాలికుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమములో పశువైద్య అధికారి డా॥ శ్రీనివాసరెడ్డి, డా॥ కనిశెట్టి శైలజ మాట్లాడుతూ అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14వ తేది వరకు ప్రతిరోజు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పశువుల పెంపకం దారులు తమతమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి టీకాలను వేయించి ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా॥ వెంకటేశ్వర్లు గోషియా భగవాన్, క్రాంతితో పాటు పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రామా ఏకదశి అభిషేకములు

మేళ్ళచెర్వు అక్టోబర్ 17 ప్రభాత వా స్థానిక శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీ కృష్ణ ఆలయంలో శుక్రవారం రామాఏకాదశి అభిషేకములు, అర్చనలు, వ్రతములు, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణములు పాలాభిషేకములు, కుంకుమార్చనలు, మంగళ హారతులు పల్లకి సేవలు దైవనామ స్మరణ భజనలు గుడిసేవలు విశేష అర్చనలు ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనంప్రసాద చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరివాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజీ వెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లిపవన్ కుమార చార్యుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుంది

**ఆలేరు, అక్టోబర్ 17,(ప్రభాతవార్త):**

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామం లో జడ్పీహెచ్ఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాను, పల్లె ప్రకృతి వనం ను ఆకస్మికంగా సందర్శించారు. జెడ్పిఎచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు, సిలబస్ పూర్తి స్థాయి, బోధనా విధానాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారిని వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించారు. విద్యార్థులతో ఇండియా మ్యాప్ వేయించి, ఈ సంవత్సరం కూడా 100 ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన వారికి సైకిళ్ల బహుమతులుగా ఇవ్వబడతాయని, వారిని తల్లిదండ్రుల సమక్షంలో సన్మానిస్తామని తెలిపారు. బయాలజీ ఉపాధ్యాయుడు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పరీక్షా మెటీరియల్ సిద్ధం చేసి పంపిణీ చేసిన విషయం తెలుసుకున్న కలెక్టర్, ఆయన సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. గర్భిణీలకు అందించే పోషకాహారం, రోజువారీ సేవలను తెలుసుకున్నారు. గ్రామంలో ఇంకా అంగన్వాడీ సెంటర్‌కు రాని పిల్లలను గుర్తించి వారిని చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పల్లె ప్రకృతి వనంను సందర్శించి మొక్కల సంరక్షణ, నీరుపోసే విధానం, ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చర్యలను సమీక్షి ంచారు. ఆరోగ్య ఉపకేంద్రంను తనిఖీ చేసి, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ఓపి రిజిస్టర్,



ప్రసవాల వివరాలను పరిశీలించారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డెలివరీ చేయించుకున్న బాలింత జ్యోతితో ఫోన్‌లో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులు లేదా సిబ్బంది డబ్బులు అడిగారా అని విచారించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ఐ భద్రయ్య, ఏఎన్ ఎంజయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్నా వాటిని ఆమోదించకుండా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళ పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, తూటి వెంకటేశం, సిలువేరు పెంటయ్య, సిఐటియు నాయకులు గుండె బోయిన బలరాం, కట్కూరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 17,(ప్రభాతవార్త):**



ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు గ్రామంలో ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి. వాటిలో ఎన్ని నిర్మాణ దశల్లో ఉన్నాయో ఏ దశల్లో పనులు సాగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు లబ్దిదారుల ఖాతాలకు నిధులు జమ అయ్యాయా స్లాబుదశ పూర్తయిన ఇండ్ల స్థితిని కూడా పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లుల చెల్లింపు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు వేయవంతంగా పూర్తి చేసుకొని లబ్ధిదారులు త్వరలోనే గృహప్రవేశం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీవో అనురాధ, జి పిఓ యాదయ్య, మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**మండల పశు వైద్యాధికారి పి. శ్రీకాంత్**

**మోటకొండూర్, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):**



మోటకొండూర్ పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి పి. శ్రీకాంత్ పాడి రైతులకు సూచించారు. మండలం లోని చందేపల్లి గ్రామంలో ఎల్ ఎస్ ఎ మహేందర్ యాదవ్ ఆధ్వర్యం లో 345 పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశామని తెలిపారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి పి. శ్రీకాంత్ మాటాడుతూ పాడిరైతులు పశువులకు జబ్బు వచ్చిన వెంటనే గ్రహించవలసి ఉంటుందని, టీకాలు వేస్తే జబ్బులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎ అనిత, గోపాలమిత్రులు వెంకటేష్ కుమార్ వేణు, పాల సంఘం చైర్మన్ ఏనుగు రామచం ద్రారెడ్డి, రైతులు నాగం నర్సిరెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, సామల సిద్దారెడ్డి, గోపాల్, పానుగంటి దేవేందర్, కె భూపాల్ రెడ్డి, బొట్ల శ్రీనివాస్, బొట్ల ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు పంపిణీ

**రాజాపేట, అక్టోబర్ 17,(ప్రభాతవార్త):**



రాజాపేట మండలం బొందుగుల, సింగారం గ్రామాలలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధకటీకాల పంపిణీ శుక్రవారం నిర్వహించారు. సహాయ సంచాలకులు డాక్టర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ పాడి రైతు సోదరు లందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలని కోరారు. రైతులు గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవుల్లో, గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు, ఆవులు ఈడ్చుకు పోవడం, పనిచేసే ఎద్దులు కోడెదూడలు పని చేసే సామర్థం తగ్గిపోవడం జరుగుతుందని అన్నారు. రైతులు పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసుకున్నట్లయితే దాణ ఖర్చు తగ్గి, పాలఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి, కే రవి, కే సిద్దులు, శ్రీకాంత్, అజయ్ కుమార్, బర్మా వరుణ్ పాడి రైతులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## యాదగిరి క్షేత్రంలో గొంగిడి దంపతుల పూజలు

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 17 ,(ప్రభాతవార్త):**



యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, డిసిసిబి మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో శ్రీస్వామి అమ్మవార్లు దర్శించుకుని, వచ్చే నెల నవంబర్ 7వ, తేదీన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిల రెండవ కుమార్తె హర్షిత వివాహం నిహంత్ తో జరగనున్న నేపథ్యంలో శ్రీస్వామి వారి పాదాల వద్ద మొదటి పత్రికను పెట్టి పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారిని దర్శించుకున్న గొంగిడి దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా. ప్రోటోకాల్ అధికారి రాజన్ బాబు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఏకాదశి నగర సంకీర్తన

**రాజాపేట, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):**



ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాజాపేట మండలంలోని రఘునాథపురం, రేణికుంట, చల్లూరు, కల్వపల్లి గ్రామాలలో నగరసంకీర్తన నిర్వహించారు. రేణికుంటలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీ భవానీ శంకరస్వామి శివాలయం..నుండి హరేరామ హరేకృష్ణ నామ నగర సంకీర్తన చేస్తు రేణికుంట గ్రామంలోని పురవీధుల గుండా నగరసంకీర్తన కొనసాగిం ది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్‌శర్మ పర్యవేక్షణలోఆలయ అర్చకస్వాములు పురోహితులు రేగొండ పాండురంగం ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమం లో రేణికుంట శ్రీ భవానీ శంకర భక్తబృందం సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## లారీ బోల్తా పడి డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**తుర్కపల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):**



లారీ బోల్తాపడి డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధి లో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం తూప్రాన్ నుండి ఖమ్మం దానలోడుతో వెళ్తున్న లారీ ఎదురుగా లారీ వస్తుండటంతో కల్వర్టు చిన్నగా ఉన్నదని రోడ్డు పక్కకు అనేసరికి లారీ బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదకరంగా మారిన కల్వర్టును వెడల్పు చేయాలని వాహనదారులు కోరారు. కల్వర్టుపై రక్షణగోడ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగిందని అన్నారు.

# వాసు కదిలే.. రహదారి బాగయ్యే

లక్ష రూపాయల సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు.

. గ్రామస్తులకు తొలగిన ఇబ్బందులు

వాసు ను అభినందిస్తున్న గ్రామస్తులు





మోతె.. అక్టోబర్ 17 ప్రభాతవార్త.

.మనసుంటే మార్గం ఉంటుంది. కొందరు ఉన్నతంగా స్థిరపడినా సొంతూరుని మర్చిపోతుంటారు. కానీ మోతే మండలంలోని నాగయ్యగూడెం గ్రామానికి చెందిన కోడె వాసు తన స్వగ్రామానికి సేవ చేయాలనే ఆలోచనతో తన వంతు సహాయంగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నారు. సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నాగయ్యగూడెం నుండి విబలాపురం వెళ్లే రహదారి వర్షాల కారణంగా దెబ్బతిని రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీంతో వాసు తన సొంత ఖర్చులు లక్ష రూపాయలతో ఆ రహదారికి మరమ్మతులు చేయించి బాగు చేశారు. ఇబ్బందులు తొలగడంతో గ్రామస్తులు ప్రశంసల అందుకున్నారు. గ్రామంలో ఎవరికైనా ఆపద వస్తే తన వంతు సహాయంగా ఆర్థికసాయం అందజేస్తున్నారు. ప్రతిభ ఉండి చదువులకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు, అనారోగ్యంపాలై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి తన వంతు సహాయంగా తోడ్పాటును అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం నలవర్చుకోవాలని, స్థానిక యువత స్వచ్ఛంద కార్యక్రమాల పై దృష్టి సారించాలని యువతకు సందేశం ఇస్తున్నారు వాసు. ఇలాగే గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, యువతకు మార్గదర్శకంగా నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షి స్తున్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

తుంగతుర్తి. అక్టోబర్ 17. ప్రభాతవార్త

. రైతులు మోసపోవద్దని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలుగు పల్లి, తుంగతుర్తి, సొసైటీ, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, దేవుని గుట్ట తండా, మంచ తండా, బండ రామారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ దయానందం, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రైతు పండించిన చివరి వరి గింజ వరకు వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు ఆందోళన చెందకూడదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చేటప్పుడు 17!! తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పేల్లలు లేకుండా



నాణ్యతతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర తో పాటు సన్న రకానికి రూ.500 రూపాయల బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీ రామయ్య, ఏఇవో లు జోత్స్న, హిమబిందు మాజీ ఎంపిటిసి లు కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి, సోమ్లు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సగ్గం నర్సయ్య, ఎండి మజీద్. ఈదప్ప. పులిగుజ్జా యాకయ్య. రుద్రరామచంద్రు. పెండెంయాదగిరి. సొసైటీ సీఈవో యాదగిరి , ఉమేష్సా ఆయా గ్రామాల ఐకెపి నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ .పి ఎం శ్రీ. విద్య ను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలి

పెన్ పహాడ్ అక్టోబర్ 17( ప్రభాతవార్త)

ప్రీ. ప్రైమరీ. పి ఎం శ్రీ. విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నియమించాలని కోరుతూ శుక్రవారం పెన్ పహాడ్ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎం ఈ ఓ, నకిరికంటి రవి కి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ( సిఐటియు) సంఘం జిల్లా అధ్యక్షురాలు బొలి శెట్టి భాస్కరమ్మ . మండల అంగన్వాడి టీచర్లు. కలసి వినతి పత్రం అందజేశారు. విద్యాబోధన బాధ్యతలు అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని గాక అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో చదవడానికి అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ తదితర అదనపు బాధ్యతలను రద్దు చేయాలి. అంగన్వాడీలో టీచర్స్ హెల్పర్స్ కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అనే డిమాండ్లతో కూడిన వినతిపత్రం ను వారికి అందజేశారు.



ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవి మాట్లాడుతూ... ఇట్టి సమాచారాన్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొస్తానని వారికి ఆయన హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ( సిఐటియు )సంఘం అధ్యక్షురాలు సంగిరెడ్డి లక్ష్మి ్మ. స్వరూప రాణి. దుర్గమ్మ. జయమ్మ. లక్ష్మీ ్మ. సరిత. పద్మజ విజయ ఊర్మిళ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

కలుపు మొక్కల తొలగింపు, దోమల, నివారణకు, చర్యలు. మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి.

సూర్యాపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత" అని మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత రెడ్డి అన్నారు. పట్టణ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు భాగంగా శుక్రవారం స్థానిక 21వ వార్డులో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆయన వార్డులోని జివిపి ప్రాంతాన్ని శుభ్రపరిచారు. వీధుల పక్కన పెరిగిన కలుపు మొక్కలను, తొలగించి, డ్రైనేజీలో టెమోఫోస్ మందు పిచికారీ చేయడం ద్వారా, దోమల, వ్యాప్తిని అరికట్టే చర్యలు, చేపట్టారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక గంట సమయాన్ని శ్రమదానానికి కేటాయించాలని, సూచించారు. స్థానికప్రజలుకూడా, కార్యక్రమంలో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన సూర్యాపేట నిర్మాణానికి తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్ ,ఏ .ఇ .తిరుమలయ్య ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ , టిఎంసి శ్వేత వార్డు వార్డు గంపల స్వాతి , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని స్వచ్ఛ సూర్యాపేట కోసంతమవంతు, సేవలందించారు.



సూర్యాపేట వార్త



# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర



మోతె, అక్టోబర్ 17 ప్రభాతవార్త...

అన్నదాతలు ఆరుగాలం పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సర్వారం పిఎసిఎస్సి ఆధ్వర్యంలో మండలంలోని ఉర్లుగొండ, తుమ్మ గూడెం , నేరేడువాయి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్వారం సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి పుల్లారావు, ఉర్లుగొండ దేవస్థానం చైర్మన్ లక్ష్మి ్మనరసింహారెడ్డి, సీఈఓ ఉపేందర్, చంటి, గురు క్రిష్ణ, అశోక్ రెడ్డి , ఉప్పలయ్య, కలగాని నరసయ్య, లక్ష్మీ ్మనారాయణ, పోగుల రమేష్, ఉపేందర్, వెంకన్న, నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# స్థల దాత కు అభినందనలు

పెన్ పహాడ్, అక్టోబర్ 17( ప్రభాత వార్త )



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని బహూకరించిన దాతను అభినందించిన ఎంపీడీవో జానయ్య. శుక్రవారం మండల పరిధిలోని గూడెపుకుంట తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 500 గజాల స్థలమును ఎక్స్ ఎమ్మెల్యే అని రెడ్డి రంగారెడ్డి కుమారుడు అని రెడ్డి వెంకట్ రెడ్డి తన తండ్రి గారి జ్ఞాపకార్థం గూడెపుకుంట తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 500 గజాల స్థలమును ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానయ్య మాట్లాడుతూ అని రెడ్డి వెంకట్ రెడ్డి 500 గజాలను దానం చేయడం అనేది గొప్ప మనసున్న వారికే సాధ్యమని ఆయన అన్నారు. సెంటు భూమి కొరకు రక్తసంబంధీకులే కొట్టుకుంటున్న ఈ రోజుల్లో 500 గజాలు ఇవ్వడం అనేది గొప్ప విశేషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థల దాత అని రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ ఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, జి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతుల లో మోసపోవద్దు

నాగారం అక్టోబర్ 17 ప్రభాతవార్త.



రైతులు దళారుల చేతులలో మోసపోవద్దని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ఉన్నారు శుక్రవారం మండల పరిధిలోని ఈ టూరు మామిడిపల్లి ప నిగిరి పస్తాల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఆమె విచ్చేసి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర ని పొందాలని సూచించారు రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిషోర్ శ ర్మ ఎంపీడీవో మారయ్య ఏవో కృష్ణ కాంత్ ఏపీఎం వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి కన్నె బోయిన వెంకట బిక్షం నాతి వీరమల్లు గంట సోమిరెడ్డి అంబటి శ్రీను కన్నెబోయిన యాదగిరి కన్నెబోయిన లింగయ్య సెంటర్ నిర్వాహకులు పానుగంటి కరుణ మడ్డి షర్మిల జలాలు కక్కరేని నాగయ్య వీరబోయిన ఉమా శ్రీలత నరసయ్య సీసీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యంను కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి గిట్టుబాటు ధరను పొందాలి

*చౌటుప్పల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త*

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యమును దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ మండలం లోని పెద్దకొండూరు, చిన్నకొండూరు, గుండ్లభావి, దామెర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ యార్డ్ నందు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మార్కెట్ చైర్మన్ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యమును మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల



తహసిల్దార్ వీరాభాయి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సభ్యులు చప్పిడి సంజీవ రెడ్డి, గౌస్ ఖాన్, బోయ వెంకటేష్, చిమ్మల వెంకట్ రెడ్డి, చేన్నగొని అంజయ్య గౌడ్, ఏపీఎం యాదయ్య, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్, మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రినిటీ స్కూల్లో ముందస్తు దీపావళి

*సంబరాలు చౌటుప్పల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ హైస్కూల్ తదితర పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి అధ్యాపకులు ముందస్తుగా దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్లో ఉపాధ్యాయునిలు పిల్లల చేత దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి టపాసులు పేల్చారు. చిచ్చుబుడ్లు వెలిగించారు. ఈ సందర్భంగా ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జయిని మంజుల మాట్లాడుతూ చీకటిపై వెలుగు సాధించిన విజయంగా దీపావళిని జరుపుకుంటారని, నరకాసురుని వధించిన తర్వాత ప్రజలు సంతోషంతో దీపాలు వెలిగించి బాలసంచ కాల్చి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. దీపావళి రోజున ఇంటి ముందు దీపములు వెలిగించి లక్షీ మ్రదేవిని పూజించడం కుటుంబ సభ్యులతో కలిసి పండుగ



జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నరకాసురుని చిత్రపటం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, సమన్వయకర్తలు లవకుమారి, అనూష, పూజా రెడ్డి, సుమలత, స్వరూప, భార్గవి, చందన, జ్యోతి, శిరీష, అనసూయ, హారిక, సింధు, లావణ్య, సంతోష, రాణి తదితరులు పాల్గొన్నారు.

# బిసిల తెలంగాణ బందును జయప్రదం చేయండి

*సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త*

బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ సమన్వయంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శుక్రవారం తలపెట్టి న తెలంగాణ బంద్ కు మద్దతుగా నారాయణపూర్ మండలంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష మ్రణ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు, మరియు పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని, బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు హక్కైన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సమాజం ఐక్యంగా కృషి చేయాలి. ఈ ఉద్యమం బీసీల న్యాయ హక్కుల సాధన కోసం



ప్రారంభమైన సామూహిక ప్రయత్నం" అని పేర్కొన్నారు. బీసీ జేఏసీ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమం ఎటువంటి రాజకీయ వ్యతిరేకతతో సంబంధం లేని ప్రజా హక్కుల ఉద్యమం. అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు

# బిసి బంధును జయప్రదం చేయాలి

.బిసి కులాల సంక్షేమ సంఘం మండల అద్యక్షుడు సుర్వి జంగయ్య

*.బీబీనగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి సంఘాల ఆద్వర్యంలో చేపట్టనున్న బిసి బంధును జయప్రదం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు కొత్త నర్సింహస్వామి, మండల అద్యక్షుడు సుర్వి జంగయ్యగౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బిసి బంధును జయప్రదం చేయాలని కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ ప్రకారం బిసిలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వాలు కల్పించాలని, రిజర్వేషన్లు సాదించేవరకు పోరాటం చేస్తామని అన్నారు. నేడు చేపట్టే బిసి బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, వంగరి పరంకుశం, యరబోతు శ్రీనివాస్, పంజాల సురేష్‌గౌడ్, పర్వతం శివలింగం, చెరుకు బాల్‌రాజ్, అమృతం శివకుమార్, అశోక్‌చారి, రాజశేఖర్, ప్రదీప్‌గౌడ్, నవీన్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీజే గవాయి పై దాడి చేసిన వ్యక్తి శిక్షించాలి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్17, ప్రభాతవార్త:ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా సుప్రీంకోర్టు సీజే గవాయిపై దాడికి నిరసనగా మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది, దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షి ంచాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల లింగస్వామి, బిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష మ్రణ్, మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, చెరుకు నరసింహ,ఐతేరాజు బిక్షపతి, కుమ్మ్మ లక్ష మ్రణ్, దయాకర్, వడ్డేపల్లి యాదగిరి, బిక్షపతి, గంగయ్య, పోతగల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17, ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని చివరికింది వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మరియు గౌస్ కొండ గ్రామాలలో ఏర్పాటుచేసిన పిఎసిఎస్ కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు, గత ప్రభుత్వాలు వడ్లు కొనుగోలు చేయడానికి రెండు మూడు నెలలు పట్టేది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కేవలం నెల లోపల వడ్లను పూర్తిగా కొనుగోలు చేసి రెండు మూడు రోజుల్లో డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు, అంతేకాకుండా గతంలో రైతులను కాంటాల పేరుతో రెండు నుంచి మూడు కిలోలు దాన్యం దౌర్జన్యాల దోచుకుందని ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు అని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ రాజారాణి,డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీధర్, ఏడిఏ వెంకటేశ్వరరావు, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి,వ్యవసాయ అధికారి శైలజ, సివిల్ సప్లై డిటి బాలమణి,ఏపీఎం తౌరియా నాయక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్,జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి,కుక్క దానయ్య, సుర్వి వెంకటేష్ గౌడ్,మర్రి రాజిరెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ యాదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి,కుసుకుంట్ల అలివేలు కొండల్ రెడ్డి,నాయకుల రావుల అనిల్,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి,మునుకుంట్ల నరేష్, మర్రి పాండు రెడ్డి,యాదగిరి,కొంగరి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# రైతులు గాలి కుంటివ్యాధి నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలి

*తుంగతుర్తి . అక్టోబర్ 17. ప్రభాత వార్త*



తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని జిల్లా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగు పల్లి వెంపటి గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ గాలి కుంటి వ్యాధి పీకోర్ణ అనే వైరస్ వల్ల వస్తుందని అన్నారు. ఈ వ్యాధి చూసిన పశువులు బలహీనంగా ఉంటాయని పశువులకు నోటిలో గిట్టల మధ్య పుండ్లు అవుతాయని అన్నారు పశువులలో పాల ఉత్పత్తి తగ్గుతుందని తెలిపారు దీంతోపాటు పశువులలో పునరుత్పత్తి సామర్థం తగ్గుతుందని తెలిపారు. ఈ వ్యాధి సోకడంతో పశువులలో అధిక జ్వరం ఉంటుందని అన్నారు. వెంపటి ,వెలుగు పల్లి గ్రామాలలో 28 ఏల్లా పశువులకు 131 నల్ల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టికారు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ ,సిబ్బంది రాజశేఖర్, రవి ,నాగరాజు, గోపాల మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ చేయించుకున్న వారికి రివ్యూ కంటి పరీక్షలు

*చౌటుప్పల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కంటికి ఆపరేషన్ చేయించుకున్న ప్రజలకు డాక్టర్లు రివ్యూ పరీక్షలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 829 మందికి పరీక్షలు చేయగా అందులో 115 మంది ఆపరేషన్ లకు ఎంపికయ్యారు. వారిలో 91 మందిని హాస్పటల్ కి తీసుకెళ్లగా 82 మందికి ఆపరేషన్ నిర్వహించారు. కంటి ఆపరేషన్ లు చేయించుకున్న వారికి చౌటుప్పల్ పట్టణంలోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కంటి డాక్టర్లు రివ్యూ క్యాంపు నిర్వహించి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత కంటి పనితీరు ఎలా ఉందో పరీక్షి ంచి సూచనలు, సలహాలు ఇచ్చారు.

# మీరాబాయి వేషంలోపాఠాలు బోధించిన ఉపాధ్యాయురాలు

*తుంగతుర్తి. అక్టోబర్ 17. ప్రభాతవార్తవిద్యార్థులకు*



పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేందుకు ఓ ఉపాధ్యాయురాలు విచిత్ర వేషధారణతో ఆకట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కర్పూరపు నివేదిత శుక్రవారంపదవ తరగతిలో హిందీ పాఠం మీరాబాయి రచించిన "భక్తిపథ్" పాఠం బోధించేందుకు మీరాబాయి వేషంలో తరగతి గదికి వచ్చారు. విద్యార్థులు ఒక్కసారి గా ఉపాధ్యాయురాలను చూసి అవాక్కయ్యారు. కాసేపటికి విద్యార్థులు గుర్తుపట్టి ఆశ్చర్యపోయారు. ఆమె వినూత్న బోధనకు పలువురు అభినందించారు.

## సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

*తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త*

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించారు ఈనెల 7వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు.అనంతరం



సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని తిరుమలగిరి మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ పార్టీ ప్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ కరీంనగర్ కందుకూరి లక్ష్మయ్య ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ కందుకూరి పరుశురాములు పానుగంటి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన

*తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై శుక్రవారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ స్థానిక తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ మండల విద్యాధికారి ఐ శాంతయ్య తొండ మాజీ సర్పంచ్ వెంకట శాతవాహనరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పై



నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాణ అధ్యక్షులు జమిలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తొండ శివారులో ఉన్న భూమిని లాక్కోవద్దు



*తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ సందర్భంగా మా భూమిని లాక్కోవద్దంటూ మహిళా రైతుల నిరసన వ్యక్తం చేశారు గత 20 సంవత్సరాలు నుండి ఈ భూమిని మేము సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నామని ఇదే మాకు జీవనోపాధిగా ఉంటుందని అలాంటి భూమిని లాక్కోవద్దని మహిళలకు ఆవేదన వ్యక్తం చేశారు అక్కడ నిరసన తెలపడానికి వచ్చిన వ్యక్తులను పోలీసులు అడ్డుకోవడంతో వారు అక్కడికి రాలేకపోయారు.

## సొంత ఖర్చులతో బాట మరమ్మత్తులు



*నాగారం అక్టోబర్ 17 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని పనిగిరి గ్రామం నుండి నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారి పూర్తిగా గుంతల మయంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి జంగిలి ఉపేందర్ రావు తన సొంత ఖర్చులతో శుక్రవారం బాట మరమ్మత్తులను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి జంగిలి ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి అంటే తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిన తరుణంలో బాట మరమ్మత్తు చేయడానికి తన వంతు సహాయంగా పనులు ప్రారంభించినట్లు తెలియజేశారు ప్రజల అవసరానికి ఉపయోగపడే ఏ పని అయినా తను ముందుండి నిర్వర్తిస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి మాజీ సర్పంచ్లు సంజీవరెడ్డి సరస్వతి వెంకన్న గ్రామస్తులు జాన్ వెస్లీ కల్లెట్లపల్లి రాములు మామిడి కృష్ణ కో లెట్టి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలి



*మోతె, అక్టోబర్ 17 ప్రభాతవార్త..*

గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగతదేశాల మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిందితుడిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన శిక్ష విధించాలని మోతె మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకన్న కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బైరవంగు విజయ్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామంజి,సునీల్, గణేష్, ప్రభాకర్, నాగయ్య, రవి, యల్లయ్య, రమేష్, ప్రభంజన్, రామచంద్ర, గురిజాల వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరణాలోకి తీసుకొని రావాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఆకాశమే హద్దుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరణాలోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం మందిరంలో మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్ధులు శాఖలోని మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా సూర్యాపేట కు కొత్తగ వచ్చినప్పుడు అబార్షన్ చేయడం ద్వారా ఒక మహిళ మృతి చెందడం తెలిసి బాధ కలిగిందని చైతన్యవంతమైన సూర్యాపేట జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆ రోజే సమాజంలో ఉన్న మహిళా సమస్యలను పరిష్కరించుటకు ఒక వ్యవస్థ రూపంలో దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకొని ఖిబాలిక చైతన్యం ఖి పేరిట ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీస్,వైద్య ఆరోగ్యశాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ద్వారా నెలలో నాలుగు వారాల్లో ఏదో ఒక రోజు విద్యార్థులకు సమాజంలో ఉన్న సమస్యలపై,పోషణ,భద్రత, సైబర్ నేరాలు, మహిళా సాధికారత, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు..విద్య ద్వారానే ఏది తప్పు, ఏది ఒప్పు, అని తెలుసుకోవచ్చు అని విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు పొందవచ్చు అని జీవితంలో సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడవచ్చు అని అన్నారు.

## నేడు జరిగే బీసీల బందును జయప్రదం చేయాలి



*తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త*

నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని వంగపల్లి నరసయ్య ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘాలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. బీసీ నాయకులు మాజీ ఎంపీపీలు కొత్తగట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్ కుమార్, తన్నీరు రామ్ ప్రభు, బత్తుల శ్రీనివాస్ గిలకత్తుల రాము గౌడ్, ఏమోజు రవీందర్,కందుకూరి ప్రవీణ్, తుమ్మ చంద్రమౌళి, వై దీన దయాల్, చేను శ్రీనివాస్, ఏమొజు మధుచారి, వసునూరి శ్రీనివాస్,అడ్డబొట్టు చారి, కష్టమా చారి, చింతకింది సోమనారాయణ, వంగరి బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, బర్ల సోమేష్, పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, పులిమామిడి వెంకన్న, దుస్స రామ్మూర్తి, సోమ నరసయ్య, గాదరబోయిన లింగయ్య యాదవ్, చింతకాయల సుధాకర్, శీలం ఉపేందర్ గౌడ్, సోమయాచారి, బిక్షమాచారి, వైట్ల మురళి, బాలకృష్ణ, రూపాని వెంకన్న, గూడూరు వెంకన్న, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర బంద్‌కి మద్దతు ఇవ్వాలి

*మోతె, అక్టోబర్ 17 ప్రభాతవార్త..*



బీసీలకు 42!! రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరగనున్న రాష్ట్ర బంద్‌కి సబ్బండా వర్గాల ప్రజలు సహకరించాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని, కాంగ్రెస్ చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ల అమలుకు కృషి చేయాలని కోరారు. పోరాటాల గడ్డ అయిన తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, గుగులోత్ సురేష్ నాయక్, పజ్జూరి నాగరాజు, మండవ రాము, విప్లవరాజు తదితరులు పాల్గొన్నారు.

## యం జి ఆన్ లైన్ సెంటర్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్.

*.నూతనకల్.. అక్టోబర్ 17 ప్రభాతవార్త.*



.మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన యం జి ఆన్ లైన్ నెట్ సెంటర్ ను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల మల్లారెడ్డి, దాసరి వెంకన్న,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వసుల అశోక్ యాదవ్,జహంగీర్, మహేందర్,కిరణ్,శ్రీనివాస్, నిర్వాహకులు దానబోయిన గణేష్, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలి

.భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొలుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొంది ఆర్థికంగా ఎదగాలని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కేంద్రాలలోనే అమ్ముకోవాలని అన్నారు. ఇటీవల కృషి వర్షాలకు దాన్యం నష్టపోయిన రైతులకు, పంట నష్టపోయిన రైతులకు



ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, సెక్రెటరీ వెంకటలక్ష్మి ృ, సూపరిండెంట్ రమేష్, కార్యాలయ సిబ్బంది, సెంటర్ ఇన్చార్జీలు హమాలీలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు ప్రభుత్వ బోనస్ పొందాలి

:ఎమ్మెల్యే మందుల సామెల్


*జాజిరెడ్డిగూడెం అక్టోబర్17(ప్రభాత వార్త )*



జాజిరెడ్డిగూడెం మండలంలోని రామన్నగూడెం మరియు తిమ్మాపురం గ్రామాలలో ఐకేపీ కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అన్నారు. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దాళారులకు అమ్మి ప్రభుత్వ బోనస్ మరియు మద్దతు ధర నష్ట పోవొద్దు అన్నారు.అధికారులు పంట కొనుగోలుకు ఎలాంటి ఇబ్బంది కలగకుంట అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోపి పి సి యస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భైరబోయిన సైదులు ముదిరాజ్, జిల్లా నాయకులు ఇందూర్తి వెంకటరెడ్డి, అభిషేక్ రెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్,తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ గోపి, ఏ ఓ గణేష్,ఏపియం రాంబాబు, మహిళ సంఘము సభ్యురాళ్లు, సంబంధిత అధికార సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ఎయిమ్స్ అభివృద్ధిపై సీఎం రేవంత్ కు దత్తాత్రేయ లేఖ

*బీబీనగర్,అక్టోబర్ 17 ప్రభాతవార్త*





: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లేఖ రాశారు. ఈ నెల 13వ తేదీన దత్తాత్రేయ బీబీనగర్ ఎయిమ్స్‌ను సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులు, రోగులతో మాట్లాడ్డ విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎయిమ్స్ అభివృద్ధికి పలు సూచనలను చేస్తూ లేక పంపారు. తెలంగాణ రాష్ట్రానికే ప్రధాన వైద్య సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్ ఎక్కువ మందికి సమర్థవంతంగా సేవలందించగలదని వైద్యం, విద్య , ఆరోగ్య సంరక్షణలో అత్యున్నత సేవలు అందించగలదన్నారు. తెలంగాణ ప్రభుత్వం, భారత ప్రభుత్వం మధ్య సహకార సమాఖ్య స్ఫూర్తితో బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి అవుతుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా పది లక్షల మంది ఔట్ పేషెంట్లకు సేవలందిచనుందని, తెలంగాణలో ఆధునిక ఆరోగ్య సేవలకు సర్వీసు రోడ్డు ద్వారా బస్సులు ప్రయాణించేలా చూడాలి,నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) లో అత్యున్నత ర్యాంక్ సాధించనుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2019లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన బహుమతి బీబీనగర్ ఎయిమ్స్ అన్నారు. హైదరాబాద్‌వరంగల్ జాతీయ రహదారి 163కు ఆనుకుని ఎయిమ్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం 200 ఎకరాలను కేటాయించిందని తెలిపారు. ఎంబీబీఎస్ తొలి బ్యాచ్ విద్యార్థులు ఇటీవలే గ్రాడ్యుయేట్లు అయ్యారన్నారు. ఎయిమ్స్ బీబీనగర్ చుట్టూ మౌలిక సదుపాయాలు కల్పించాలని, 163 జాతీయ రహదారిపై ప్రతి నిత్యం 250కి పైగా బస్సులు నడుస్తున్నాయని, వాటికి ఎయిమ్స్ ఆవరణలో స్టాప్ ఏర్పాటు చేసి సర్వీసు రోడ్డు ద్వారా ప్రయాణించేట్లు టీజీఎస్ఆర్టీసీని ఆదేశించాలన్నారు. ఘట్‌కేసర్ నుండి బీబీనగర్ ఎయిమ్స్‌కు సిటీ బస్సు సేవలు విస్తరించాలన్నారు. ఎంఎంటీఎస్ పొడిగింపు, బస్ డిపో ఏర్పాటు, ఎలక్ట్రిక్ వాహనాల వంటి సేవలు కల్పించాలన్నారు. జాతీయ రహదారులు 163ని, 191బి ని అనుసంధానం చేసేలా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సమగ్ర వృద్ధి...ఎయిమ్స్‌లో అధునాతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన అగ్నిమాపక సిబ్బందిని నియమించాలన్నారు. సిబ్బంది కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఎయిమ్స్ సమీపంలో సెంట్రల్ లేదా ప్రైవేట్ స్కూల్ జోన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ క్యాంపస్ చుట్టూ అవసరమైన పౌర, పరిపాలనా సౌకర్యాల సమన్వయ అభివృద్ధికి ఎయిమ్స్ అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. రోడ్లు, భవనాలు, రెవెన్యూ, మున్సిపల్, విద్య, అగ్నిమాపక సేవల విభాగాలతో ఉమ్మడి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ విభాగాల అధికారులకు నిర్దిష్ట పాత్రలను కేటాయించాలన్నారు. ఎయిమ్స్

## పల్లె నిద్ర లో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు



*రామన్నపేట ,అక్టోబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లంకి గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామానికి విచ్చేసి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు గ్రామ సమస్యలపై రైతు వేదికలో గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించి ప్రజల రైతుల బాగోగులను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల వివరాలను మండల స్థాయి అధికారులు అడిగి తెలుసుకుని, అనంతరం గ్రామస్తుల నుండి పలు సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను వారు స్వీకరించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్17, ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని చివరికిందని వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు, అంతేకాకుండా గతంలో రైతులను కాంటాల పేరుతో రెండు నుంచి మూడు కిలోలు దాన్యం దౌర్జన్యాల దోచకుండని ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు అని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో భువనగిరి ఏఎంసీ చైర్మన్ రేఖ బాబురావు, డిస్టిక్ మేనేజర్ హరికృష్ణ, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ రాజారాణి,డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీధర్, ఏడిఏ వెంకటేశ్వర్‌రావు, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి,వ్యవసాయ అధికారి శైలజ, సివిల్ సప్లై డిటి బాలమణి,ఏపీఎం తౌరియా నాయక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్,జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి,కుక్క దానయ్య, సుర్వి వెంకటేష్ గౌడ్,మర్రి రాజిరెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ యాదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి,కుసుకుంట్ల అలివేలు కొండల్ రెడ్డి,నాయకులు రావుల అనిల్,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, నాయకులు బందారు ప్రకాష్ రెడ్డి,మునుకుంట్ల నరేష్, మర్రి పాండు రెడ్డి,యాదగిరి,కొంగరి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



## దళారి వ్యాపారులకు ధాన్యము అమ్మి నష్టపోవద్దు

*గుండాల, అక్టోబర్ 17 ప్రభాతవార్త*



: ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అన్నదాతలు మధ్య దళారి వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని మోత్కూర్ మార్కెట్ చైర్మన్ విమలా వెంకటేశ్వర్లు అన్నారు .పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఆమె కోరారు. సన్న రకాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ ను రైతులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేస్తున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షం, డిప్యూటీ తహసీల్దార్ నీలిమ, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, గ్రామ పరిపాలన అధికారి లింగయ్య, మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ క్రాంతి కుమార్, నాయకులు ఏలూరి రామ్ రెడ్డి ,కొమురయ్య, కామెడీ రవికుమార్ అన్నేపర్తి భిక్షం, పాడిచేటి వెంకన్న, అత్తి సత్తయ్య, విద్యాసాగర్ రెడ్డి, పొన్నగాని అంజయ్య, సీతఈ నాగయ్య, హనుమంతు, సోమన్న, మంగ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు సిపిఎం మద్దతు

**నడిగూడెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.నడిగూడెం మండల కేంద్రంలో బంద్ లో సిపిఎం మండల కమిటీ, సభ్యులు శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు అన్ని ప్రజా సంఘాల నాయకులు, యువజన ,విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోనిసిపిఎం ఆఫీసులో లో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైనరిజర్వేషన్లుకేటాయించకుండా తీవ్రమైనఅన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికంగారాజకీయంగా అనగ తొక్కుతున్నారని అన్నారు తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు, రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, బీజేపీపార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు,కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్కు,రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులు రాకుండా, బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నదని విమర్శించారు. దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు. ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరంగా పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి,కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్య పరిష్కారమవుతుందని ఈదిశగా చర్యలు తీసుకోవాలని బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీఎస్ ధర్నా

**నడిగూడెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి చేసిన వారిని శిక్షి ంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ ఇందిరా ప్రియదర్శినికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్,నాయకులు గంటేపంగు సుదీప్,పాతకోట్ల అశోక్, అవినాష్,రిత్విక్,తరుణ్,చరణ్,ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## జస్టిస్ బిఆర్ గవాయిపైన దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**మునగాల ,అక్టోబర్ 17, ప్రభాతవార్త :**



మండల కేంద్రం లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జస్టిస్ బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తూ వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ స్వప్న కు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి. అంజయ్య మాదిగ,పాతకోట్ల. నాగరాజు మాదిగ లు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ జస్టిస్ బిఆర్ గ వాయి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చెయాలి, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి, వారికి కూడా శిక్ష పడేలా దర్యాప్తు చేయాలి అన్నారు.సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి, సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లంజపల్లి.శ్రీను మాదిగ వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబుమాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘా నాయకులు కత్తి వెంకటేశ్వర్లు,జిల్లపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యం కోసం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మునగాల ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



రైతుల సౌకర్యం కోసమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తాసిల్దార్ సరిత అన్నారు. మండల పరిధిలోని బరాకత్ గూడెం లో మునగాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు పండించిన పంట అమ్మటంలో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు.పండించిన పంటలో తేమ శాతం లేకుండా కొనుగో లు కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రైతుకు బోనస్ కూడా అందం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందిబండ. సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఏఓ బి. రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల. జైపాల్ రెడ్డి సొసైటీ సీఈవో రాజుల .బసవయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**పెద్దవూర, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



కరెంటు షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన బంగారాల వెంకటయ్య (55) తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. కరెంటు రావడం లేదని ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లి చూడడంతో ఫీజ్ కొట్టి వేసి ఉండటంతో దాన్ని జాయింట్ చేయడానికి అతను ట్రాన్స్ఫార్మర్ ఎక్కి ఆఫ్ చేశాడు. ఒక పేజ్ వైరు విడిపోకపోవడంతో దానిని వెంకటయ్య గమనించక పోవడంతో కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అట్టి విషయాన్ని పక్క భూమి అతను ఆడెపు సైదులు చూసి వెంకటయ్య భార్య నాగమ్మకు గ్రామస్తులకు సమాచారం తెలియజేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని పోస్టుమార్టం నిమిత్తం కమల నెహ్రూ ఆసుపత్రి తరలించామని ఎస్సై వైప్రసాద్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి సంతానం కలరని తెలిపారు.

## సిపిఆర్ పై అవగాహన సదస్సు

**తుర్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం డాక్టర్ కె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అనగా యాక్సిడెంట్ లో కానీ, ఆర్ట్ ఎటాక్ సమయంలో హృదయ స్పందన ఆగిన,పల్స్ చూసి ఆగిన కొద్ది క్షణాల్లో సిపిఆర్ విధానం చేస్తూ, అత్యవసర సేవల కోసం 108 వాహనానికి కాల్ చేయమని చెప్పి రెండు నిమిషాల్లో 30 సార్లు చాతిని వేగంగా నొక్కి రెండుసార్లు నోటిపై నోరు పెట్టి మధ్యలో దస్తి పెట్టి గట్టిగా గాలిని ఊదుతూ రెండు నిమిషాల్లో ఐదు సార్లు చేస్తూ ఎడమ పక్కకు మలిపి నాడి స్పందనను పరీక్షి స్తూ నాడీ కొట్టుకునే వరకు మళ్లీమళ్లీ 20 నిమిషాల వరకు చేస్తూనే ఉండాలని అన్నారు. ఇలా చేస్తే మనిషి బతికే అవకాశం ఉందని తెలిపారు. హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లకు, ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లకు, పంచాయతీరాజ్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ రుచిరా రెడ్డి ,ఎంప ఓ వెంకటేశ్వర్లు,ఎస్సై తక్కియుద్దీన్ ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్లు రాహుల్ కుమార్ గౌడ్, రాహుల్, సూర్య ప్రకాష్ ,నిర్మల, సిహెచ్ఓ రాజయ్య, పి హెచ్ ఎన్ బిస్మిల్లాబి, హెచ్.వి దయామని, ఏఎన్ఎంలు సుహాసిని, పద్మ, అలివేలు, భాగ్యలక్ష్మి ్మ, సంధ్యారాణి, కరీంబి, హెల్త్ అసిస్టెంట్లు జానీ పాషా, సునీల్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తాహశిల్దార్ హిమబిందు

**అనంతగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని అనంతగిరి తహసిల్దార్ హిమబిందు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో తెల్లబల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.17శాతం తేమ వచ్చిన ధాన్యాన్ని ఆపకుండా వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఏ గ్రేడ్ 2389, బి గ్రేడ్ సన్ రకం 2369 రూపాయలు మద్దతు ప్రకటిస్తుందని రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా మద్దతు సద్వినియం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య, సీఈవో ప్రభాకర్ రావు,ఏఈఓ పొనుగోటి అన్వేష్, డైరెక్టర్లు బడేటి అంజయ్య,రైతులు బుర్ర చిన్న వెంకన్న,గుడాపూరి పున్నయ్య, దేవులపల్లి నరసింహారావు,బుర్ర నాగమల్లేశ్వరరావు,కొల్లు సుబ్బారావు, వీరబోయిన సైదులు,గద్దె వెంకటేశ్వర్లు,పుల్లయ్య,ముతేష్,బుర్ర సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి ప్రభుత్వంపై ఉద్యమించాలి

**చిలుకూరు, అక్టోబర్ 17 ,ప్రభాతవార్త:**




బీసీలకు 42 రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై బీసీలు ఉద్యమించాలని సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని డిఎన్ భవన్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 18న జరిగే బీసీ బందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి చరిత్ర ఎప్పుడు అణగారిన వర్గాల, దళితుల వెనుకబడిన ప్రజలకు వ్యతిరేకంగా ఉంటుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సమావేశాలు నిర్వహించి రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సెక్రెటరీ షేక్ సాహెబ్ అలీ,చిలువేరు ఆంజనేయులు, పిల్లుట్ల కనకయ్య, ఎస్. కె మోలానా, మాదారపు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా భరోసా ద్వారా చట్టాల గురించి ప్రజలకు వివరిస్తున్నాం

మఠంపల్లి,అక్టోబర్ 17 (ప్రభాతవార్త): సూర్యాపేట జిల్లా పోలీస్ స్టేషన్ ల వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తనిఖీ చేసినారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, ఎస్సై బాబు సిబ్బందితో కలిసి ఎస్పీ కి ఘనంగా స్వాగతం పలికారు. స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన వాహనాల షెడ్ ను ఈ సందర్భంగా ఎస్పీ ప్రారంభించారు. మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత ఉండాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల దర్యాప్తు పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత, అంతర్రాష్ట్ర సరిహద్దులపై నిఘా, అక్రమ రవాణా, ఫిర్యాదుల నిర్వహణ, డయల్ 100 కాల్స్ పై స్పందన, పాత నేరస్తులు రౌడీషీటర్ల కదలికలపై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు ఉత్తమమైన పారదర్శకమైన వేగవంతమైన సేవలు అందించాలని కేసుల దర్యాప్తును వేగంగా నిర్వహించాలని కోర్టులతో



సమన్వయంతో పని చేస్తూ త్వరితగతిన శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఒత్తిడి లేకుండా పనిచేయాలని కోరారు. జిల్లాలో గతంతో పోలిస్తే నేరాలు తగ్గుముఖం పట్టాయని రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు తగ్గాయని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని మఠంపల్లి ప్రాంతంలో 50 కి పైగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని అన్నారు. మఠంపల్లికి అంతర్రాష్ట్ర సరిహద్దు ఉన్నందున ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాము, జిల్లాలోకి వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నాము అసాంఘిక వ్యక్తులు అనుమానిత వ్యక్తులు ఉంటే వారి వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నామని సూచించారు. అలాగే రాష్ట్రంలో సన్న వడ్లకు సబ్సిడీ ఉన్నందున ఇతర రాష్ట్రం నుండి జిల్లాలోకి అక్రమంగా ధాన్యం దిగుమతి చేయకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని సూచించారు. పరిశ్రమలు అధికంగా ఉండడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు కూలి వారు వస్తుంటారు వీరి వివరాలను పక్కాగా నమోదు చేస్తూ వారి సమస్యల పట్ల వారి భద్రత పట్ల కృషి చేస్తున్నామని సూచించారు. నేరాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుందని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై బాబు, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సిసి సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సుమన్, కానిస్టేబుల్ అంజి, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# సీజేఐ గవాయిపై దాడి అమానుషం

చింతలపాలెం (ప్రభాత వార్త) అక్టోబర్ 17: భారత ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయి పై దాడి అమానుషం అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేందర్ రెడ్డికి మెమోరెండం అందించి , అనంతరం మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, ప్రజా స్వామ్య వ్యవస్థపై జరిగిన



దారుణమైన దాడి అన్నారు. న్యాయ వ్యవస్థను కాపాడటం ప్రతి పౌరుడు బాధ్యత అని, హింస బెదిరింపులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదన్నారు. ఇలాంటి దాడులపై ప్రజలు ఏకగ్రీవంగా ఖండించాలని, దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దాడికి పాల్పడిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేసి ప్రజాస్వామ్యానికి మంచి సందేశం ఇవ్వాలని భారత, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింత్రాల బాలచంద్ర, చిలక యేసు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు సైదులు నాయక్, విజయ్, చింతలపాలెం, రెబల్లె గ్రామల అధ్యక్షులు చింత్రయాల గోపి , వెంకటేశ్వర్లు, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పెద్ద పొంగు శ్రీను, నాయకులు రామారావు, మణిరత్నం, బొంగరల వెంకటేశ్వర్లు, విజయ్, సురేందర్, ప్రభాకర్, శ్రీనివాస్, సుందర్ రావు, రాకేష్, నారాయణ, సైదులు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ కు సహకరిద్దాం... రిజర్వేషన్ సాధిద్దాం

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాత వార్త: బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించే ప్రక్రియలో భాగం గా శనివారం జరిగే బంద్ కు బీసీ కులాలు, రాజకీయ పార్టీలు ఇతర సామా జిక వర్గాల మద్దతు తెలిపి రిజర్వేషన్ ను సాధించాలని బీసీ జేఏసీ కన్వీనర్ ధూళిపాల శ్రీనివాసరావు, పలువురు బీసీ సంఘాల రాజకీయ పార్టీల నేతలు అన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం సిపిఐ పార్టీ ఆఫీసు లో వివిధ రాజకీయ పార్టీల, కులసంఘాల ఆధ్వ ర్యంలో రిజర్వేషన్ల సాధన సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజకీయ, ఉద్యోగ అవకాశాల లో అవకాశం కల్పించాలని అందుకు కావా ల్సిన చట్ట సవరణ రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి కేంద్ర ప్రభుత్వం సవరణ చట్టం చేయాలని డి మాండ్ చేశారు. రిజర్వేషన్ సాధన లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యాలు సమర్థిస్తూ రాష్ట్ర ప్ర భుత్వం కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించే విధంగా కృషి చేసి రిజర్వేషన్ల సాధించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ కు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని లేకపోతే బీసీ సంఘాల ఆధ్వ ర్యంలో పోరాటాలు చేసి రిజర్వే షన్లు పొందేలా



గా కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. శనివారం రోజున నిర్వహించే తెలం గాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియ జేశారు.

ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు తన్నీరు మల్లికార్జున్ అజీజ్ పాషా, యాదవ సంఘం నాయ కులు జక్కుల మల్లయ్య, వివిధ పార్టీల నాయకులు ఎల్లావుల రా ములు, గుండు వెంకటేశ్వర్లు కంబాల శ్రీను, ఎల్లావుల రమేష్, పోసన బోయిన హుస్సేన్, వట్టెపు సైదు లు, జెనిగల శ్రీనివాస్ గౌడ్, కొండ హరీష్ గౌడ్, బొడ్డు గోవిందరావు వు, గంజి శివ గద్దం అంజి యా దవ్, ఎరగాని గురుస్వామి గౌడ్, కడియాల అశోక్, రావి నూతల ఇందిర, రాయల వెంకటేశ్వర్లు , వల్లబ్దాసు కృష్ణ గౌడ్ కేశగాని నాగే శ్వరరావు జక్కుల వీరయ్య యాదవ్ చేపూరి నరసింహ చారి, కొత్తూ రు బ్రహ్మచా రి,కె లక్ష్మయ్య కోటయ్య, దుగ్గివర్మ ,చిక్కుళ్ల లింగ య్య, నరేష్ రాథోడ్, బాలా జీ నాయక్, అజ్మీర నాగ రాజ్ ఒగ్గు విశాఖ, కోలపూడి యోహా న్, ఎరగాని గురవయ్య గౌడ్. రామరాజు, రామ్మూర్తి, కొరివి వీరయ్య బీసీ, వేముల అఖిల్, కంబాల సీతమ్మ, కర్నే కృష్ణ సుమన్ , బండి నాగేశ్వరరావు, సమ్మెట సుబ్బరాజు, కొండ లక్ష్మయ్య కాసారపు సతీష్ ముత్యం నాగలక్ష్మి దొంతగాని సత్యనా రాయణ సంగిశెట్టి వెంకటేశ్వర్లు సురభి వాణి, కంచర్ల కుంట్ల లలిత వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు బార్ అసోసియేషన్ మద్దతు

హుజూర్ నగర్ క్రైమ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త: బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18 నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి సాముల రామిరెడ్డి, చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాస రావు లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కులస్తుల అభివృద్ధి కోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించైనా సరే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తాము డిమాండ్ చేస్తున్నట్లు వారు చెప్పారు. రాష్ట్ర బంద్ కార్యక్రమంలో న్యాయవాదు లందరూ తప్పనిసరిగా పాల్గొని రాష్ట్ర బందును విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రబంద్ కు అందరూసహకరించాలి


మేళ్ళచెర్వు అక్టోబర్ 17 ప్రభాత వా మండల కేంద్రంలోని మేళ్ళచెర్వులో శుక్రవారం జరిగిన సమావేశంలో వట్టెపు సైదులు, ఆలేటి నవ్య మాట్లాడుతూ బి.సి.42 రిజర్వేషన్ సాధన కొరకు రాష్ట్ర బి.సి.సంఘాల పిలుపు మేరకు ఈ నెల 18వ తేదిన తెలంగాణ రాష్ట్రబంద్ విజయవంతం చేసేందుకు అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు, దుకాణాదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లంకెమళ్ళ సీతమ్మ, కామేశ్వరమ్మ, గోపిశెట్టి లక్ష్మమ్మ, వేముల అన్నమ్మ, పసుపులేటి లక్ష్మీ, కొలగాని శివ, నాగరాజు, ఉప్పుతళ్ళ వీరకుమారి, ఆవుల రమాదేవి, దొక్కా పద్మతో పాటు అధిక సంఖ్యలో మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



మఠంపల్లి,అక్టోబర్ 17 (ప్రభాతవార్త). మండలంలోనిపెదవీడు గ్రామంలో శుక్రవారం ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మఠంపల్లి తాసిల్దార్ ఎల్ మంగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలన్నారు ఆ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఐకెపి కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తినివి శ్రీనివాస్ తిశిలీ స్వరువ రాణి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజా గ్రామ పాలన అధికారి సోమయ్య పెదవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం మాజీ సర్పంచ్ చిలక గురవయ్య కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తెల్లబాటి శ్రీనివాస్ సఫియా బేగం మహిళా సంఘాలు ఐకెపి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన.



.హుజూర్ నగర్ రూరల్ ,అక్టోబర్ 17, ప్రభాతవార్త మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన పూజా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయంలో గోమాతకు గోపూజ కార్యక్రమం జరిపారు. ఈ పూజ కార్యక్రమాన్ని బూరుగడ్డ గ్రామానికి చెందిన యరగాని రామస్వామి గౌడ్, మల్లమ్మ దంపతులు, కిరణ్ గౌడ్ ప్రియాంక,అశోక్ ,దుర్గ భవానిలు జరిపించారు. అదేవిధంగా దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని యరగాని మట్టపల్లి జ్ఞాపకార్థం వారి కుమారులు యరగాని వెంకటేశ్వర్లు ,నాగమణి, యరగాని గురువయ్య ,అనసూర్యమ్మ,యరగాని వీరస్వామి, పుష్ప దంపతులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, రఘు మోహనా చార్యులు, యరగాని గోపాలం, కోల కృష్ణ ప్రసాద్, సురభి సైదులు, గద్దం సత్యనారాయణ, ఆలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, రమేష్,ఉపేందర్, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం కోసం బీసీల బైక్ ర్యాలీ



ఆలేరు, అక్టోబర్ 17, ప్రభాతవా

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న జరుగనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, శుక్రవారం ఆలేరు పట్టణంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ. బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరగాలని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారని, అయితే రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే బీసీ వర్గాలపై తీవ్ర అన్యాయం చేశిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను అవమానించే రాజకీయ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ వర్తించదని వారు పేర్కొన్నారు. ఈనెల 18న జరగనున్న రాష్ట్ర బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, నియోజకవర్గ కన్వీనర్ కవిడే మహేందర్, నాయకులు మంగ నర్సింహులు, ఆర్. జనార్ధన్, చెక్క వెంకటేష్, గంగుల శ్రీనివాస్, పుట్ట మల్లేష్, పూల నాగయ్య, మామిడాల బిక్షపతి, కే. మెడీ ఉప్పలయ్య, కళ్లిపోడు వయ్య, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, పరిగెల రాములు, కొల్లూరి రాజయ్య, గుండు జగన్మోహన్, చిరబోయిన కొమురయ్య, బొమ్మకంటి బాలరాజు, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు వడ్డెర సంక్షేమ సంఘం మద్దతు

కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించా లని కోరుతూ శనివారం నిర్వహిస్తున్న తెలంగాణ వ్యాప్త రాష్ట్ర బంద్ కు వడ్డెర సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న స్పష్టం చేశారు. బంద్ విజయవంతం కోరుతూ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రాబో వు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీసీలకే కేటాయించాలని కోరారు. బంద్ లో బీసీ శ్రేణులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మం డల, గ్రామ బాధ్యులు ఉప్పుతల రాము, దేవేండ్ల కోటేశ్వరరావు, గుంజి నరసింహా రావు, దేవేండ్ల ఉదయ్, డి. పవన్, సాయి, టి. నాగరాజు, రజక సంఘ బాధ్యులు మంత్రాల నాగరాజు, మల్లారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, నేడు జరిగే రాష్ట్ర బంద్‌కు పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కాంగ్రెస్ పార్టీ బిసి సంఘం మాజీ మండల అధ్యక్షులు రావుల గోపిగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడి బీసీ రిజర్వేషన్ల ఆమోదంకు కృషిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి, రిజర్వేషన్ల సాధనకు అందరు పాలు పంచుకోవాలని గోపి గౌడ్ పిలుపునిచ్చారు.

## చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి చేసిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఎమ్మా ర్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన న్యాయ వాదిపై కఠిన చర్యలు తీసుకోవా లని కోరుతూ డిప్యూటీ తహసి ల్దార్ కే నాగేందర్ కు ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించి వారు మాట్లాడుతూ దేశంలో న్యాయమూర్తులకే రక్షణ లేక పోతే సామాన్యుల పరిస్థితి ఏమిటన్నారు. ఇలాంటి పరిస్థి తులు పునరావృత్తం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన న్యాయవాదిపై కఠి నమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో హుజూర్ నగర్ ఎమ్మా ర్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ పట్టణ అధ్యక్షులు మంద నాగ రాజు మాదిగ. ఎంజె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ. మంద వెంకటేశ్వర్లు మాదిగ. రేడపంగు వెంకటే శ్వర్లు మాదిగ. సోమపంగు రవీంద్ర మాదిగ. మేరిగ మట్టపల్లి, చెడ పంగు విజయ్, అశోక్, చింత వినోద్ కస్తాల సాయి. కస్తాల శంకర్. చింత వెంకటేశ్వర్లు. చిం త నరసింహారావు షేక్ అన్ ర్. మేరీగ సాయి. తదితరులు పాల్గొ న్నారు.

## చెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

రాజాపేట., అక్టోబర్ 17, ప్రభాతవార్త :



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కళ్లెం రామస్వామి శుక్రవారం తాటి చెట్టు పై నుండి మృతి చెందాడు. ఎప్పటిలాగే కళ్ళు గీసేందుకు వెళ్లిన రామస్వామి చెట్టుపైనుండి జారిపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.

## నేరాల నియంత్రణకు, స్వీయ రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### యాదగిరిగుట్ట రూరల్ సి ఐ శంకర్,



మోటకొండూర్ అక్టోబర్ 17 ప్రభాతవా

మోటకొండూర్ నేరాల నియంత్ర ణకు, స్వీయ రక్షణకు సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాలలోసీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని యాదగిరిగుట్ట సీఐ శంకర్ అన్నారు. మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో శుక్రవారం ఎస్ ఐ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సీ సీ కె మెరాల ఏర్పాటు పై గ్రామ ప్రజల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతా యని తెలిపారు. దొంగ తనాల నివారణకు రోడ్డు ప్రమాదా లు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉప యోగపడతాయని తెలిపారు. గ్రామంలో జరిగితే వెంటనే వాటిని రికవరీ చేసే విషయంలో సీ సీ కెమెరాలు తోడ్పడతాయని తెలిపారు గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పా టు చేస్తే నేరాలను అరికట్ట వచ్చని తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సీ సీ కెమెరాల ద్వారా నియంత్రిం చవచ్చునని తెలిపారు. సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగ పడతాయని, గ్రామలలో, రాత్రిం బవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపారు. సీ సీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచిం చారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్ద లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## 42% బిసి రిజర్వేషన్లకు సిపిఎం మద్దతు

తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

42% బిసి రిజర్వేషన్లకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన ర్యాలి నిర్వహించి అంబేద్కర్ మోమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, గుంటుపల్లి వెంకటయ్య, నన్నే సాహెబ్, పులి వెంకట

## బీసీ బందుకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలి



మఠంపల్లి. అక్టోబర్ 17 ప్రభాతవార్త.

బీసీలకు 42!! రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలో జరగనున్న బిసి బందుకు అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని మఠంపల్లి బీసీ రాజ్యాధికార వేదిక సభ్యులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్నో సంవత్సరాలుగా బిసి వర్గాలు పోరాడుతున్నప్పటికీ కొంతమంది బీసీలకు వ్యతిరేకంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీలకు 42!! రిజర్వేషన్ అమలు చేయడంలో సహకరించాలని శనివారం జరగనున్న బందుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు మండల వ్యాప్తంగా ఉన్న బీసీ లందరూ బందులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు వ్యాపారస్తులు బందుకు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలోమల్లికంటి బుచ్చయ్య భువనగిరి ప్రకాష్ బాబు జాల కిరణ్ పిండిప్రోలు రామచంద్రయ్య తవిడ బోయిన నాగేశ్వరరావు వల్లపు దాసు జోసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల కోసం హెల్త్ ఆల్ఫా హెల్త్ స్కీమ్

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎస్బిఐ) జనరల్ హెల్త్ ఆల్ఫా అనే హెల్త్ స్కీమును ప్రవేశపె ట్టిందని ఎస్బిఐ హుజూర్ న గర్ బ్రాంచ్ మేనేజర్ హర్ జ్యోతి కౌర్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ లో ఆమె సీనియర్ సిటిజనులతో సమావేశమ య్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 56 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క రు ఈ పాలసీని తీసుకోవ చ్చని కోరారు. ఈ హెల్త్ స్కీం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయ న్నారు. ఎలాంటి మెడికల్ చెకప్ లు లేకుండా పాలసీ ని పొంద వచ్చని తెలి పారు. పాలసీ తీసుకున్న వెంటనే అమల్లోకి వస్తుందన్నారు. పాలసీ తీసుకు న్న వారు దేశంలో ఎక్కడైనా వైద్య చికిత్స పొందవచ్చని, భార్య భర్తలకిద్దరికీ ఈ పాలసీ వర్తిస్తుందని తెలిపారు. ఈ సంద ర్భంగా సీనియర్ సిటిజన్లు వెలి బుచ్చిన పలు అనుమానాలను మేనేజర్ నివృతి చేశారు. బ్యాం కు లో సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయా లని కోరగా ఆమె అంగీకరించా రు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది విక్రమ్, నరేష్ తో పాటు పలువురు పెన్షనర్లు పాల్గొన్నా రు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రికా సిబ్బంది, విలేకరులకు రక్షణ కల్పించాలని పలువురు జర్న లిస్టులు కోరారు. ఎ ా ఽ ి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై జరిగిన నిర్బంధ కాండను నిరసిస్తూ, పత్రికా స్వేచ్ఛను కాపాడా లని హుజుర్నగర్ ఆర్ డి ఓ



కార్యాలయం ముందు జర్నలిస్టుల ఆందోళన నిర్వహించి శుక్రవారం ఆర్డిఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా పలువురు జర్న లిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల పై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పేపర్ పై కక్షపూరితంగా వ్యవ హరించడం, కార్యాల యం పై దాడి చేయడం హేయమైన చర్య అని ఖండించారు. గతం లో నెహ్రూ ఇందిరా గాంధీల ప్రభుత్వాలపై ఎన్ని వార్తలు రాసిన మీడియాపై దాడి చేయలేదన్నారు. ప్రభుత్వా నికి వ్యతిరేకంగా వార్తలు రాశారని సాకు తో మీడి యా ను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఈ కార్య క్రమంలో జర్నలిస్ట్ నాయ కులు బి శ్రీనివాసచారి, ఆత్కూరి వెంకటేష్, రామ నాథం, పిల్లల మర్రి శ్రీనివాస్, రామకృష్ణ, వెంక న్న, వల్లపుదాస్ నాగరాజు, అంజయ్య, తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండు రంగా రావు తదితరులు పాల్గొన్నారు